ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com



RNI TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు





SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 94 గురువారం 19 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 94 Thursday 19 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-




ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 94 గురువారం 19 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 94 Thursday 19 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## డ్రగ్స్ కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

- మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఈ కేసులో పుట్టా మహేశ్ సహా ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్
- స్టేషన్ బెయిల్ రావడంలో తన ప్రమేయం లేదన్న ముఖ్యమంత్రి
- ఈ కేసు దర్యాప్తు కోసం సిట్ వేసినట్లు వెల్లడి
- 2028 లో తెలంగాణల ఎన్నికలు రాబోవన్న ముఖ్యమంత్రి
- 2029 లో జమిలి ఎన్నికలు జరుగుతాయని జోస్యం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు




**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 18 :** మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామని అన్నారు. ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు - మిగతా 2 లో




## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

- ఖర్గే, వేణుగోపాల్‌తో కీలక భేటీ
- డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ నియామకాలపై కీలక చర్చలు
- రాజ్యసభ ఎన్నికల విజయానికి రేవంత్‌కు అధిష్ఠానం అభినందనలు
- రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆదివాసీ కౌన్సిల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరు

## మూసీ ప్రాజెక్టు రూ. 1.5 లక్షల కోట్ల స్కామ్!



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్
- ప్రాజెక్టులో పారదర్శకత లేదంటూ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ వాకౌట్
- కేటీఆర్ ఆరోపణలను ఖండించిన ప్రభుత్వం.. తొలిదశకు రూ. 7,000 కోట్ల అంచనా అని వెల్లడి
- డీపీఆర్ లేకుండా వేల ఇళ్లను ఎలా కూల్చివేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్

**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 18 :** మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రూ. 1.5 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ - మిగతా 2 లో

## భారత్ చేరుకున్న ముడి చమురు నౌక 'జగ్ లాడ్కీ'




- 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'
- గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకున్న 'జగ్ లాడ్కీ'
- పుజైరాలోని పోర్టులో లోడ్ అయిన 'జగ్ లాడ్కీ'
- పుజైరాలో టెర్మినల్‌పై ఇరాన్ దాడి సమయంలో చమురు నింపుకుంటున్న 'జగ్ లాడ్కీ'

**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 18 :** భారత జెండా కలిగిన 'జగ్ లాడ్కీ' అనే ముడి చమురు నౌక బుధవారం గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి వచ్చిన ఈ నౌకలో 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకను పుజైరా పోర్టులో లోడ్ చేశారు. 'జగ్ లాడ్కీ' మొత్తం పొడవు 274.19 మీటర్లు, వెడల్పు 50.04 మీటర్లుగా ఉంది. ఇరాన్, - మిగతా 2 లో

## భారత్ ట్యాక్సీ సూపర్ సక్సెస్..




- డ్రైవర్లకు రూ. 35 కోట్ల ఆదాయం
- రూ. 5 కోట్ల పెట్టుబడితో డ్రైవర్లకు రూ. 35 కోట్లకు పైగా ఆదాయం అందించిన భారత్ ట్యాక్సీ
- డ్రైవర్ల నుంచి కమీషన్ వసూలు చేయని సహకార నమూనా
- ప్రయాణికులపై ఉండని సర్జ్ ప్రైసింగ్, కన్వీనియన్స్ ఫీజు భారం
- డ్రైవర్లే యజమానులుగా ఉండే సరికొత్త విధానం
- ప్రస్తుతం ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో సేవలు..
- త్వరలో దేశవ్యాప్త విస్తరణ

**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 18 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సహకార రైడ్-హెయిలింగ్ ప్లాట్‌ఫామ్ 'భారత్ ట్యాక్సీ' విజయవంతంగా నడుస్తోందని ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. సుమారు రూ. 5 కోట్ల పెట్టుబడితో ఇప్పటివరకు డ్రైవర్లకు రూ. 35 కోట్లకు పైగా ఆదాయం అందించిందని తెలిపింది. ఈ చొరవ ద్వారా దాదాపు 20,000 మంది డ్రైవర్లు, 200 మంది సహాయక సిబ్బందికి ఉపాధి అవకాశాలు లభించాయని వెల్లడించింది. ఈ విషయంపై రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. డ్రైవర్ల సాధికారత, రవాణా రంగంలో సమ్మిళిత వృద్ధికి భారత్ ట్యాక్సీ ఒక - మిగతా 2 లో




## పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి సమావేశం
- పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడత చెక్కు అందజేత
- గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పోలవరం ఆలస్యమైందన్న ముఖ్యమంత్రి
- పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు
- గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని ఆరోపించారు
- నిపుణులతో అధ్యయనం చేయించి తిరిగి కొత్త నిర్మాణం చేపడుతున్నామని అన్నారు



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 18 :** పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టులోని వివిధ ముంపు గ్రామాల నిర్వాసితులతో ఆయన సమావేశమయ్యారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ. 226 కోట్ల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పాలకులు - మిగతా 2 లో




## డాలర్ జోరు.. రూపాయి బేజారు..

- ఆల్‌టైమ్ కనిష్ఠానికి పతనం
- డాలర్‌తో రూపాయి విలువ చరిత్రాత్మక కనిష్ఠానికి పతనం
- 92.63 వద్ద సరికొత్త రికార్డు స్థాయిని నమోదు చేసిన రూపాయి
- విదేశీ నిధుల తరలింపు, బలపడుతున్న డాలర్ ప్రధాన కారణాలు
- దిగుమతిదారుల నుంచి డాలర్లకు భారీగా పెరిగిన డిమాండ్
- రూపాయి పతనం మరికొంత కాలం కొనసాగవచ్చని నిపుణుల అంచనా

## 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో మంత్రి లోకేశ్ ఆత్మీయ విందు



- దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్
- 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో ఆత్మీయ విందులో నారా లోకేశ్
- దివ్యాంగులతో మంత్రి నారా లోకేశ్ మాటామంతీ
- దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్న మంత్రి
- ప్రైవేటు రంగంలో పెట్టుబడుల ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన ఉంటుందని వెల్లడి

**వార్త సంధ్య, అమరావతి, మార్చి 18 :** దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో - మిగతా 2 లో

## ఉగాది కానుక - 'దివ్యాంగ శక్తి'

- పథకాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
- పాల్గొన్న మంత్రి లోకేశ్, తదితరులు
- దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ధి



# సంపాదకీయం

## యుద్ధమంటే...



యుద్ధమంటే... పరిగెడుతున్న రైలు హఠాత్తుగా పట్టాలు తప్పి పక్కకు ఒరిగిపోవడం; నడుస్తూ నడుస్తూ ఉన్న దారి అకస్మాత్తుగా మూసుకోవడం; ఏళ్ల తరబడిగా సాఫీగా సాగుతున్న జనజీవితం రోజుల వ్యవధిలో సంక్షోభాల ఊబిలోకి దిగబడిపోవడం; యుద్ధ మంటే గతంతో ఒక్కసారిగా లంకె తెగిపోయి భవిష్యత్తు అంధకారబంధురమైపోవడం! మనిషి ఎక్కువకాలం శాంతికి దగ్గరగానూ, యుద్ధానికి దూరంగానూ ఉంటూ వివేకాన్ని చాటుకునేవాడే; కానీ ఏ దుర్ఘడియలోనో ఆ వివేకం నుంచి జారిపోయి విధ్వంసం వైపు అడుగు వేస్తాడు. మానవ స్వభావంలోని వక్రత అదే; మనిషిని పట్టి పీడించే శాపమూ అదే! యుద్ధంలో విజితులూ, విజేతలూ ఉండరనీ, చివరికి అందరూ పరాజితులే అవుతా రనీ అతనికి తెలియదా, తెలుసు! రెండువైపులా చచ్చినవాళ్ళ కోసం ఏడ్చే బంధువుల దుఃఖం ఒక్కలానే ఉంటుందనీ తెలుసు. కానీ ఉన్మాదం... ఉన్మాదం... తాజా పశ్చిమాసియా యుద్ధంలో పిల్లలతో సహా ఇప్పటికే వందల సంఖ్యలో చనిపోయారు. అమెరికా చేరికతో అది మినీ ప్రపంచ యుద్ధంగా మారింది ఆర్థిక, వాణిజ్య సంబంధాలూ, వలసలూ, రవాణా సదుపాయాలూ, శాస్త్రసాంకేతికవృద్ధీ దేశాలను దగ్గరగా ముడివేసి ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చిన దశలో... మంచైనా, చెడైనా త్రుటిలో ప్రపంచస్థాయి నందుకుంటాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియా యుద్ధ ప్రభావాలు కుగ్రామ దశను కూడా దాటి నేరుగా వంటింట్లోకి అడుగుపెట్టి సాధారణ గృహిణులలో కూడా అలజడీ, ఆందోళనా రేపుతున్నాయి. సహజవాయు లభ్యతకు అంత రాయం ఏర్పడి, వంటగ్యాస్ సరఫరా మందగించడంతో హాహాకారాలు చెలరేగు తున్నాయి. యుద్ధం ఇలాగే కొనసాగితే పొయ్యిలో పిల్లి లేవని పరిస్థితిని ఊహించుకుని కుటుంబాలు తల్లడిల్లుతున్నాయి. ప్రభుత్వాలు అభయమిస్తున్నా పరిస్థితి వాటి చేయి కూడా దాటిపోతే ఏమిటి గతన్న ప్రశ్న గుండెల్ని గునపంలా గుచ్చుతోంది. చిన్నా, పెద్దా హోటళ్ళు మూతపడి సిబ్బంది వీథిన పడుతున్నారు. వాటిపై ఆధారపడే జనాలు తిండికి కటకటలాడే దుఃస్థితి భయపెడుతోంది. కొరతను అడ్డుపెట్టుకుని పెరిగిపోయే వంట గ్యాస్ ధరలు జనాల జేబులను కొల్లగొట్టి మరిన్ని కష్టాలలోకి నెట్టే ప్రమాదమూ తలెత్తింది. అలాగని, వెనకటి కట్టెల అడితీలు, బొగ్గుల దుకాణాల రోజులకు వెళ్ళ గలమా, కాలాన్ని వెనక్కి తిప్పగలమా, ఇన్నేళ్ళ గతినీ ప్రగతినీ కొన్ని రోజుల్లోనే యుద్ధం తుడిచిపెడితే ఏమిటి చేయడం?! ఇలా ఎన్నెన్నో ప్రశ్నలు. యుద్ధమంటే చావుబతుకులు చెట్టపట్టాలు వేసుకుని ఏకకాలంలో చేసే విలయ తాండవం. చావుకీ, బతుక్కీ తేడా కనిపించని నిర్లిప్తక్షణం. ప్రియకౌగిలికీ, మృత్యు ఆలింగనానికీ మధ్య నిత్యసంచారం. లియో తొలుస్తాయ్ 'వార్ అండ్ పీస్' అనే తన ఐతిహాసిక నవలలో యుద్ధానికీ, శాంతికీ మధ్య జరిగే ఎడతెగని పెనుగులాటను మహాద్భుతంగా కళ్ళకు కడతాడు. ఆపైన రామాయణ, మహాభారతాల ఉదాహరణాలూ మన ముందు ఉన్నాయి. 'తపస్సుతో ఇంద్రియాలను జయించిన నీ మీద ఆ ఇంద్రియాలే పగబట్టాయా, సీత పట్ల కామాన్ని జయించలేక ఈ యుద్ధమెందుకు కొనితెచ్చుకున్నావు; భర్తా, కొడుకూ, బంధువులూ చచ్చిన తర్వాత జీవచ్ఛవంలా ఎలా బతక'నంటూ రావణుడి మీదపడి మండోదరి గుండెలవిసేలా రోదిస్తుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా అంతే! యుద్ధప్రారంభంలో పురుషుడు చూపిన శౌర్యప్రతాపాలు యుద్ధాంతంలో స్త్రీల శోకవిహ్వ లత ముందు నీరుగారిపోతాయి. మహాభారత కథకుడు 'స్త్రీపర్వం' పేరిట తల్లుల శోకా నికి ఒక ప్రత్యేక పర్వరూపమే ఇస్తాడు; అందులో, నూరుగురు కొడుకుల్ని కోల్పోయి కడుపుకోత పడుతున్న గాంధారిని నాయిక స్థానంలో ప్రతిష్ఠిస్తాడు. దుఃఖవివశ అయిన ఆమె ముందుకు రావడానికి అంతటి భీముడూ వణికిపోతాడు. 'తల్లీ! నీ కొడుకుల్ని చంపించిన పాపాత్ముణ్ణి నేనే! నన్ను శపించు!! ' అంటూ ధర్మరాజు చేతులు జోడిస్తాడు. తల్లి మనసుతో అతణ్ణి మన్నిస్తూనే, పాండవపక్షానికి చెందిన అభిమన్యుడి మరణానికి సైతం భోరున విలపించిన గాంధారిని యావత్ సృష్టిలోని మాతృత్వానికి ప్రతీకగా మలచిన ఆ ఘట్టం ప్రపంచ సాహిత్యంలోనే నిరుపమానం.అయినా యుద్ధం కలిగించే మోహ, దాహాల ముందు మనిషి ఓడిపోతూనే ఉన్నాడు; ఆత్మవిధ్వంసాన్ని కొని తెచ్చుకుంటూనే ఉన్నాడు; నేటి పశ్చిమాసియా యుద్ధం రేపు ఎన్ని శోకపర్వాలకు రూపుదిద్దబోతోందో! ఈ అగ్నిగుండం ఎప్పటికి ఆరనుందో!!

# పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి



**మొదటిపేజీ తరువాయి** - నిర్వాసితులను పట్టించుకోలేదని, వరద నీటిలో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని ఆరోపించారు. రంపచోడవరం నియోజకవర్గం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రాజెక్టు నిర్వాసితులు రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ ఇళ్లను, భూములను త్యాగం చేశారని అన్నారు. ఈ ఉగాది పండుగను పురస్కరించుకుని నిర్వాసితుల ఖాతాల్లో రూ.226 కోట్లు జమ చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఉగాది తర్వాత రెండు నెలల్లో పోలవరం సాకారమవుతుందని హామీ ఇచ్చారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని ఆరోపించారు. నిపుణులతో అధ్యయనం చేయించి తిరిగి కొత్త నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. వారం రోజుల్లో ఇది పూర్తవుతుందని తెలిపారు. 21 నెలల్లో ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. 2025లో సంక్రాంతి పండుగ సందర్భంగా మొదటి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు, దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు.మూడో విడతతో కలిపి, 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1943.53 కోట్లను చెల్లించామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టు రెండు దశలుగా నిర్మితమవుతోందని తెలిపారు. తొలిదశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నట్లు వెల్లడించారు. 75 నిర్వాసిత కాలనీలలో ఇప్పటికే 26 పూర్తయ్యాయని, మిగిలిన49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. వీటి నిర్మాణం ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి పూర్తవుతుందని అన్నారు.ప్రతి నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నామని, ఇంటి స్థలం కోసం ఇచ్చే మొత్తాన్ని రూ.2 లక్షలకు పెంచామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తోందని అన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు చేస్తున్నామని వెల్లడించారు. దళారులను నమ్మి మోసపోవద్దని ముఖ్యమంత్రి సూచించారు.గోదావరి పుష్కరాలు మూడోసారి నిర్వహించే గౌరవం తనకు దక్కిందని ముఖ్యమంత్రి అన్నారు. పుష్కరాల నిర్వహణ కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని అన్నారు. అలాగే ఈ ప్రాజెక్టు ప్రారంభాని కంటే ముందే నిర్వాసితు లందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో రూ.5 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని వెల్లడించారు.పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితు లంతా ప్రజల హృదయాల్లో నిలుస్తారని అన్నారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలమే పోలవరం ప్రాజెక్టు అన్నారు. అందరికీ న్యాయం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పోలవరం ప్రాజెక్టు ఆరేడేళ్లు ఆలస్యమైందని అన్నారు. నిర్వాసితులంతా సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.

# 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో మంత్రి లోకేశ్ ఆత్మీయ విందు

**మొదటిపేజీ తరువాయి** - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేశ్, తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశింబి, అన్నపూర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగుల గౌరవం పెంచాలని, వారిలో పట్టుదల ఎక్కువ అని అన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలని, ఇందుకోసం తాను పోరాడుతున్నానని అన్నారు."కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరుగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీలను తీసుకువస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది" అని లోకేశ్ తెలిపారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని లోకేశ్ అన్నారు. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదని అభిప్రాయపడ్డారు. ఇంటర్ తర్వాత అమెరికా వెళ్లడం తన జీవితంలో అత్యుత్తమ నిర్ణయమని తెలిపారు. అందుకే నా సొంత కాళ్లపై నిలబడగలిగానని, దాదాపు 8 ఏళ్లు నేను అమెరికాలో ఉన్నానని వెల్లడించారు. చదువుతో పాటు ఉద్యోగం చేశానని, దీంతో తనకు ఎంతో అవగాహన వచ్చిందని అన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగుల యోగక్షేమాలను, ప్రభుత్వం నుంచి అందు తున్న లబ్ధిని ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్, సీఎం సందేశం వస్తున్నాయా అని వాకబు చేశారు. తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నివిధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ వారికి హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

# ఉగాది కానుక - 'దివ్యాంగ శక్తి'

**మొదటిపేజీ తరువాయి** - దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుక ఇచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో వీరికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 12.76 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.బస్సులో ప్రయాణించిన నేతలు: దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. ఉగాది కానుకగా ఆర్టీసీ బస్సుల్లో వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని మంగళగిరి బస్టాండ్‌లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంగళగిరి నుంచి ఉండవల్లి వరకు బస్సులో దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లు ప్రయాణించారు. బస్సులో వెళ్తూ ప్రజలకు అభివాదం చేశారు.మొత్తం 12.76 లక్షల మందికి లబ్ధి: దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఏపీవ్యాప్తంగా 11.16 లక్షల మంది దివ్యాంగులు ఉచిత ప్రయాణం చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకం ద్వారా మొత్తం 12.76 లక్షల మందికి దివ్యాంగులు, వారి సహాయకులకు లబ్ధి చేకూరనుంది. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టికెట్ రాయితీ ఇవ్వనుంది. 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుంది. దీని అమలు కోసం ఏడాదికి రూ. 207 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించనుంది. ప్రయాణం అనంతరం దివ్యాంగులకు తన నివాసంలో సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.దివ్యాంగులతో కలిసి భోజనం: సీఎం కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. కేవలం 21 నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం నాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి ప్రయాణించటం తనకు సంతృప్తిని ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. దివ్యాంగులకు అండగా ఉంటామన్న సీఎం: దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లని సీఎం చంద్రబాబు కొనియాడారు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని వివరించారు. ట్రైసైకిళ్లతో పాటు తమ ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లు అందించామని చంద్రబాబు తెలిపారు. దివ్యాంగులకు పింఛను కింద రూ. 6,000 ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తేల్చి చెప్పారు. గతంలో రూ. 500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను ప్రస్తుతం రూ. 6,000 పెంచి ఇస్తున్నామని గుర్తు చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10,000, మంచానికి పరిమితమైన వారికి రూ. 15,000 ఇస్తున్నామని సీఎం వివరించారు.ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు: ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎలాంటి ఖర్చు లేకుండా 5 రకాల బస్సుల్లో దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని సీఎం వివరించారు. దీని ద్వారా నెలకు రూ. 2,000 వరకు అందరికీ ఆదా అయ్యే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత బాగా జరుపుకోవాలని సీఎం సూచించారు. అంతేకాకుండా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. దివ్యాంగులకు గౌరవాన్ని పెంచేందుకే: అంతేకాకుండా ఎంత ఖర్చు చేస్తున్నామన్నది ముఖ్యం కాదని, దివ్యాంగులకు గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. కూటమి అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఎక్కువ సమస్యలు ఎదుర్కొనే దివ్యాంగులకు అండగా నిలబడాలనే కూటమి పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ రూ. 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని తెలిపారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అభినందించారు.

# మూసీ ప్రాజెక్టు రూ.1.5 లక్షల కోట్ల స్కామ్!

**మొదటిపేజీ తరువాయి** - ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై శాసనసభలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.ప్రశ్నోత్తరాల సమయంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీ నది పునరుజ్జీవనానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భారీ దోపిడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైతే, దానిని ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. డీపీఆర్ లేకుండానే వేల ఇళ్ల కూల్చివేతకు, భూసేకరణకు ఎలా సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని నిలదీశారు.కేటీఆర్ ఆరోపణలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రాజెక్టుపై ఎలాంటి దాపరికం లేదని, కేటీఆర్ ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన డీపీఆర్ పూర్తయిందని, దాని అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7,000 కోట్ల వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల 1,435 నిర్మాణాలు ప్రభావితం అవుతాయని, తుది గణన జరుగుతోందని తెలిపారు. బఫర్ జోన్‌లో ఉన్న వారికి బదిలీ చేయగల అభివృద్ధి హక్కులు (టీడీఆర్) ఇస్తామని, భూసేకరణ, పునరావాసం 2013 చట్టం ప్రకారమే జరుగుతుందని హామీ ఇచ్చారు.అయితే, ప్రభుత్వ వాదనను కేటీఆర్ తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి బహిరంగ సభల్లో రూ.1.5 లక్షల కోట్ల ప్రాజెక్టు అంటుంటే, సభలో మంత్రులు కేవలం రూ.7,000 కోట్లు అని చెప్పడంలోనే వైరుధ్యం కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం 10,000 ఇళ్లు కూల్చివేస్తారని, 3,260 ఎకరాల భూమిని సేకరించనున్నారని పేర్కొన్నారు. సింగపూర్, పాకిస్థాన్ వంటి దేశాల్లో నిషేధానికి గురైన 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి డీపీఆర్ బాధ్యతలు ఎలా అప్పగించారని ఆయన ప్రశ్నించారు. 18 నెలలు పట్టే డీపీఆర్‌ను రెండు నెలల్లోనే ఎలా పూర్తి చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, స్పష్టమైన ప్రణాళిక కూడా లేదని, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి ఎలాంటి రుణం మంజూరు కాలేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ సమాధానంతో సంతృప్తి చెందని ఆయన, పారదర్శకత పాటించడం లేదని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

# భారత్ ట్యాక్సీ సూపర్ సక్సెస్




**మొదటిపేజీ తరువాయి** - పెద్ద ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ విధానంలో డ్రైవర్లను 'సారథులు'గా పిలుస్తారని, వారే యజమానులుగా, నిర్ణయాధికారంలో భాగస్వాములుగా ఉంటారని వివరించారు.ప్రస్తుత యాప్ ఆధారిత క్యాబ్ సేవల మాదిరిగా కాకుండా భారత్ ట్యాక్సీ సహకార నమూనాలో పనిచేస్తుంది. డ్రైవర్ల నుంచి ఎలాంటి కమీషన్ వసూలు చేయకుండా, రైడ్ ద్వారా వచ్చిన పూర్తి ఆదాయాన్ని వారికే అందిస్తుంది. దీనికి బదులుగా డ్రైవర్ల నుంచి సబ్‌స్క్రిప్షన్ ఫీజును వసూలు చేస్తుంది. అలాగే ప్రయాణికుల నుంచి కూడా ట్రిప్ ఛార్జీ మాత్రమే వసూలు చేస్తారని, ఎలాంటి కన్వీనియన్స్ ఫీజులు గానీ, సర్జ్ ప్రైసింగ్ గానీ ఉండవని ప్రభుత్వం స్పష్టం చేసింది.'సహకారం ద్వారా సమృద్ధి' అనే లక్ష్యంతో 2025 జూన్ 6న మల్టీ-స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్, 2002 కింద భారత్ ట్యాక్సీని స్థాపించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తో పాటు గుజరాత్‌లోని అహ్మదాబాద్, రాజ్‌కోట్, సోమనాథ్, ద్వారక నగరాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దశలవారీగా దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ డ్రైవర్ల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, అగ్రిగేటర్ మోడళ్లకు గౌరవప్రదమైన ప్రత్యామ్నాయాన్ని అందించిందని ప్రభుత్వం పేర్కొంది.

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి



**మొదటిపేజీ తరువాయి** - సీఎం రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్టీ అధిష్ఠానంతో కీలక సమావేశాలు జరుపుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఆయన విడివిడిగా భేటీ అయ్యారు. ఖర్గేతో దాదాపు గంటపాటు జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షాల తీరు వంటి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పదవుల నియామకాలపై సీఎం అధిష్ఠానంతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం.రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీ అభ్యర్థులుగా బరిలోకి దిగిన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా రెండు స్థానాలను గెలుచుకోవడం పట్ల ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లను వారు అభినందించారు. అనంతరం నూతన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని వెంటబెట్టుకుని రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్.. ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలని గతంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్.. కేంద్ర మంత్రులతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది.మరోవైపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సైతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన ఇవాళ జరగనున్న ఆదివాసీ కాంగ్రెస్ కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొననున్నారు. తన పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి నేరుగా హైదరాబాద్ చేరుకుని అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# డ్రగ్స్ కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి** - రాబోవని జోస్యం చెప్పారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు పరిచయం చేశారు.

# డాలర్ జోరు.. రూపాయి బేజారు..

**మొదటిపేజీ తరువాయి** - అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ మరోసారి చరిత్రాత్మక కనిష్ఠానికి పడిపోయింది. ఇవాళ్టి ట్రేడింగ్‌లో రూపాయి విలువ 92.63 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయిని నమోదు చేసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం, దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ నిధుల తరలింపు కొనసాగడం వంటి అంశాలు రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి.ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో ఈరోజు ఉదయం 92.42 వద్ద ప్రారంభమైన రూపాయి, ఆ తర్వాత మరింత బలహీనపడింది. మంగళవారం రూపాయి 92.37 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. కీలకమైన 92.50 స్థాయిని దాటి కిందకు పడటంతో అమ్మకాల ఒత్తిడి పెరిగిందని, దీనికి తోడు బ్యాంకు సెలవుల కారణంగా డాలర్ల లభ్యత తక్కువగా ఉండటం కూడా రూపాయి పతనానికి కారణమైందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ దిలీప్ పర్మార్ వివరించారు. దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ భారీగా ఉందని ఆయన తెలిపారు.మరోవైపు పెరుగుతున్న దిగుమతుల బిల్లుల కారణంగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వీపీ రీసెర్చ్ అనలిస్ట్ జతీన్ త్రివేది అన్నారు. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల అధిక ముడి చమురు ధరలు, హర్మూజ్ జలసంధి ద్వారా రవాణాకు అంతరాయాలు కలగడం వంటి అంశాలు భారత్‌కు దిగుమతి వ్యయాన్ని పెంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ స్థూల ఆర్థిక పరిస్థితులు రూపాయికి ప్రతికూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డాలర్‌తో రూపాయి విలువ 92.25 నుంచి 92.95 శ్రేణిలో కదలాడవచ్చని త్రివేది అంచనా వేశారు.

# భారత్ చేరుకున్న ముడి చమురు నౌక 'జగ్ లాడ్కీ'




**మొదటిపేజీ తరువాయి** - అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ఆందోళనలు కొనసాగుతు న్నాయి. అయితే మనవద్ద ఇంధన నిల్వలు ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది.మార్చి 14న పుజైరాలోని ఆయిల్ టెర్మినల్‌పై ఇరాన్ దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. 'జగ్ లాడ్కి' అదే సమయంలో అక్కడ ఇంధనం నింపుకుంటోంది. ఇంధనం నింపుకున్న అనంతరం ఈ నౌక అక్కడి నుంచి బయలుదేరి సురక్షితంగా భారత్ చేరుకుంది. ముర్బన్ క్రూడ్‌తో నిండిన ఈ నౌక మూడు రోజుల ప్రయాణం అనంతరం గుజరాత్ తీరానికి చేరుకుంది.ఇప్పటికే శివాలిక్, నందాదేవి నౌకలు హర్మూజ్ జలసంధిని గుండా ప్రయాణించి సురక్షితంగా భారత్ చేరుకున్నాయి. ఈ నౌకలు ఎల్పీజీ గ్యాస్‌ను తీసుకువచ్చాయి. సముద్రమార్గంలో జరిగే చమురు రవాణాలో ఐదవ వంతు హర్మూజ్ జలసంధి ద్వారా ఉంటుంది.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**అచ్చంపేట ప్రతినిధి, మార్చ్ 18 (వార్త సంధ్య):** చారకొండ మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన జమ్ముల తిరుపతయ్య గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ. 44000 చెక్కును బుధవారం జూపల్లిలో స్థానిక నాయకులు మాజీ వైస్ ఎంపీపీ జూపల్లి వెంకటయ్య యాదవ్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య యాదవ్, మల్లయ్య, వెంకటయ్య రామస్వామి, తదితరులు ఉన్నారు.

# ఎ. కొండూరు మండలంలో నో హెల్మెట్ నో డ్రైవ్ కార్యక్రమం.



**తిరువూరు, మార్చి 18(వార్త సంధ్య):-** ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం, ఎ.కొండూరు మండలం లో గల ప్రధాన రహధారి లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మరియు వాహనదారుల్లో భద్రతా అవగాహన పెంపొందించేందుకు ఎ.కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో "నో హెల్మెట్ నో డ్రైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు ఎస్.ఐ జి. మహాలక్ష్మణుడు.ఈ సందర్భంగా ప్రధాన రహదారులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన పోలీసులు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి వారి వాహనాలకు సంబంధించిన ఆర్.సి, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారి తీసే అవకాశముందని పోలీసులు సూచించారు.హెల్మెట్ లేకుండా వచ్చిన వాహనదారులకు వెంటనే హెల్మెట్లు కొనుగోలు చేసి ధరించాలని సూచించారు. కొంతమంది వాహన దారులు అక్కడికక్కడే హెల్మెట్లు కొనుగోలు చేసి ధరించారు భవిష్యత్తులో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్.ఐ తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జి. కృష్ణ,ఆర్.చక్రవర్తి,యూ. తిరుపతిరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 40 సంవత్సరాలుగా సాగు చేసుకున్న భూమిపై అధికారులే న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో భావిత రైతులు కొప్పుల రామారావు, జగదీష్ లు డిమాండ్ చేశారు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 18 :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తండ్రి వారసత్వంగా వచ్చిన ఆరు ఎకరాల భూమిని 40 సంవత్సరాల సాగు చేసుకుంటున్న భూమిని మా ఆక్రమం ఆక్రమించేందుకు పుట్ర చేస్తున్నారని బాధ్యత రైతు కొప్పుల రామారావు జగదీష్ వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు ఖమ్మం జిల్లా రూరల్ మండలం మంగా మంగళ గూడెం భూమి గ్రామ సర్వేనెంబర్ 843, 84 6 వారసత్వం గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని వారు తెలిపారు భూమిని ఆక్రమించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని, మా అన్నయ్యలు అట్టి భూమిని ఆక్రమంగా ఆక్రమించుకునేందుకు కుట్ర చేస్తున్నారని అవసరమైతే బంధుత్వాన్ని వదిలి దారులు చేసేందుకు కూడా వెనకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదే భూమికి రిజిస్ట్రేషన్ చేయించారని అటు రిజిస్ట్రేషన్ అధికారులు గుర్తించి కొప్పుల నాగేశ్వరరావు మందలించి అట్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారని తెలిపారు జిల్లా అధికారులు స్పందించి కష్టపడి సాగు చేసుకుంటున్నా భూమిని తమకు అప్పగించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

# సమృద్ధిగా అందుబాటులో ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### భయాందోళనలతో గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసుకోవద్దు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 18( వార్త సంధ్య) :** పెద్దపల్లి జిల్లాలో ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అనవసర ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లాలో గత రెండు రోజులలో సరాసరి కంటే 40% అధికంగా గ్యాస్ సిలిండర్ బుకింగ్ జరిగాయని, ప్రజలు భయాందోళనలతో గ్యాస్ సిలిండర్ బుక్ చేయవద్దని కలెక్టర్ కోరారు.3 నుంచి 4 రోజుల వ్యవధిలో గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సమృద్ధిగా గ్యాస్ సిలిండర్ల స్టాక్ అందుబాటులో ఉందని, గ్యాస్ సిలిండర్ స్టాక్ అంశాన్ని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తుందని ప్రజలు అనవసర భయాందోళనలకు గురి కావద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఎల్.పి.జి సిలిండర్లను బ్లాక్ మార్కెట్ కు తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 12 కేసులు నమోదు చేసి 29 సిలిండర్స్ సీజ్ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 15 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందని వాటి డెలివరీలో ఏవైనా ఆటంకాలు ఎదురైతే జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నంబరు 08728 224045ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. గృహ సంబంధిత అవసరాలకు సరఫరా చేసే ఎల్.పి.జి సిలిండర్లను ప్రతి రోజు ఆర్డీఓలు, తహసీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షిస్తున్నారని,ఎల్.పి.జి సిలిండర్ల సరఫరా పై వదంతులు నమ్మి ఆందోళన చెందవద్దని గృహ వినియోగానికి, ఆసుపత్రులకు, విద్యా సంస్థలకు, వృద్ధాశ్రమాలకు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### 3 నెలలో స్విమ్మింగ్ పూల్, 2 నెలలో బ్యాడ్మింటన్ కోర్టు పూర్తి

### పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి18( వార్త సంధ్య) :** అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాయ్స్) జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని, ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నిర్మిస్తున్న ఈత కొలను (స్విమ్మింగ్ పూల్) పనులను, వ్యవసాయ మార్కెట్ లో నిర్మిస్తున్న ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్ట్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఐటిఐ లో నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ పనులను త్వరగా పూర్తి చేసి 3 నెలలో అందుబాటులో తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో నిర్మిస్తున్న ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు కాంప్లెక్స్ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఏఈ నరేష్ ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో నిందితుడైన భర్త అరెస్టు.



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 18(వార్త సంధ్య) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో నిందితుడైన భర్తను కోరుట్ల పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్మీట్లో మెట్పల్లి డిఎస్పి రాములు మాట్లాడుతూమాధాపూర్ గ్రామానికి చెందిన గంధం దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన కుమార్తె చిత్తారి ఏ గంధం వైష్ణవి (20)ను ఆమె భర్త చిత్తారి హరిబాబు హత్య చేసినట్లు ఫిర్యాదు అందినట్టు తెలిపారు. టీఎస్పీ రాములు తెలిపిన వివరాల ప్రకారం వైష్ణవి యూట్యూబ్ ద్వారా వీడియోలు రూపొందిస్తూ ఉండేది. సుమారు 10 నెలల క్రితం హరిబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహం కోసం వచ్చాడు. కట్నం ఇవ్వలేమని స్పష్టంగా తెలిపినా, ఇద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమ వివాహానికి దారితీసింది. అయితే హరిబాబు తల్లి లక్ష్మి కట్నం లేకుండా వివాహానికి అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే కుటుంబ సభ్యుల మీద ఒత్తిడి తెచ్చేందుకు హరిబాబు విషం సేవించి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొన్నారు. చికిత్స అనంతరం కోలుకున్న అతడు మళ్లీ వివాహం కోసం ఒత్తిడి చేయగా, మొదట కుటుంబం నిరాకరించింది. ఈ క్రమంలో 29-05-2025 రోజున వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వివాహం వైష్ణవి హరిబాబు జరిగింది. అనంతరం వారు ఫిర్యాదుదారుడైన గంధం దుర్గ ప్రసాద్ ఇంటిలోనే వారు నివసించారు.కొంతకాలం తర్వాత హరిబాబు రూ.5 లక్షల కట్నం కోరగా, ఆ మొత్తాన్ని ఇచ్చి మాధాపూర్ గ్రామంలో రెండు గుంటల భూమి కొనుగోలు చేసి ఫిర్యాదుదారు ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ మరో రూ.5 లక్షలు కోరుతూ వైష్ణవిని మానసిక, శారీరకంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అతని తల్లి లక్ష్మి, అన్నలు ఆనంద్, అశోక్ కూడా ప్రేరేపించినట్లు ఆరోపించారు. సుమారు మూడు నెలల క్రితం వైష్ణవి గర్భవతిగా ఉన్ననాటి నుండి ఎక్కువగా వేధింపులు కొనసాగినట్లు వెల్లడించారు. మార్చి 16 రాత్రి 11 గంటల సమయంలో వైష్ణవి, హరిబాబు గదిలో నిద్రకు వెళ్లగా, తెల్లవారుజామున 4 గంటల సమయంలో శబ్దాలు వినిపించాయని, తలుపు తట్టినా తీయకపోవడంతో తిరిగి వెళ్లిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం హరిబాబు తన భార్యను నిద్రలో ఉండగానే కత్తితో దాడి చేసి, గొంతు నులిమి హత్య చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్చి 17 ఉదయం 6 గంటల సమయంలో హరిబాబు ఒంటరిగా బయటకు వచ్చి, ముఖం కడిగి తన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ పై ఎవరికి తెలియకుండా వెళ్లిపోయాడు. తర్వాత గది తలుపు తెరిచి చూడగా వైష్ణవి రక్తపు మడుగులో పడివుండగా, నుదిటిపై గాయాలు, మెడపై గుర్తులు కనిపించాయి. వెంటనే ఆమెను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కోరుట్లకు తరలించగా, వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు ప్రకటించారు.హత్య అనంతరం హరిబాబు రాయికల్మైతాపూర్ ప్రాంతాల్లో తిరుగుతూ, కొనరావుపేట ఎక్స్ రోడ్ సమీపంలోని ఖాళీ డబుల్ బెడ్రూమ్ ఇంటి మెట్ల కింద కత్తి, రక్తపు మచ్చలున్న దుస్తులను దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు అదే రోజు సాయంత్రం 6:30 గంటలకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి ఒప్పంద ప్రకటన ఆధారంగా పంచుల సమక్షంలో రికవరీ పంచనామా నిర్వహించి, బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్, రక్తపు మచ్చలున్న కత్తి, నీలం రంగు జీన్స్ ప్యాంట్, నీలం రంగు టీ-షర్ట్ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, మిగతా నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్డీపీఓ మెట్పల్లి ఏ. రాములు, కోరుట్ల సిఐ బి సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి తెలిపారు.

# వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఆసుపత్రి నందు ప్రసవాలు అధికంగా జరిగేలా చర్యలు

### ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నందుకు సిబ్బందికి ప్రశంసలు

### పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి18( వార్త సంధ్య ) :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని, వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు పేషెంట్స్ కి అందుతున్న సేవలు, రేడియాలజీ విభాగం, గైనకాలజీ విభాగం, లేబర్ రూమ్, ఆప్తామాలజీ విభాగం, ఆర్థోపెడిక్స్ విభాగం, ఫార్మసీ లను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలలో ప్రసవాలు దగ్గర ఉన్న మహిళలను ఈడీడీ క్యాలెండర్ ద్వారా గుర్తించి వారికి హెల్ప్ డెస్క్ ద్వారా ముందస్తుగానే ఫోన్ కాల్స్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆసుపత్రిలో పనిచేసే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విధిగా సూపరింటెండెంట్ అనుమతితో మాత్రమే సెలవుల పై వెళ్లాలని అన్నారు. యూఎస్జి, టిఫా స్కానింగ్, ఓపి సేవల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ పలు సూచనలు చేశారు. లేబర్ రూమ్లో శుభ్రత పాటించాలని అన్నారు. మేటర్ నటి వార్డులలో రోగులతో మాట్లాడుతూ మందులు సమయానికి అందుతున్నాయా, నర్సింగ్ సిబ్బంది స్పందన గురించి ఆరాధించిన కలెక్టర్ రోగులనుంచి వచ్చిన స్పందన పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆప్తామాలజి విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాకో పరికరం పనితీరు గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ పరికరం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని అవసరమైన ప్రజలు దీని ద్వారా అవసరమైన వైద్య సేవలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నెలకు 60 నుంచి 70 వరకు ఆర్థోపెడిక్ ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఫార్మసీ లో మందుల తరపున విధానం పై ఆరా తీశారు. ఫార్మసీ స్టాక్ క్రమ పద్ధతి ప్రకారం ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వెయిటింగ్ ఏరియాలో రోగుల సౌకర్యార్థం సీటింగ్ సామర్థ్యం పెంచాలని, వ్యక్తిగత వస్తువులు పెట్టుకునేందుకు ప్రత్యేక సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆర్ఎంఓ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయకుమార్ నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ సాయి ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘించి బీసీ మహిళ కౌన్సిలర్ ను అవమానించిన వారిపై చర్యల గురించి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిని



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మంథని,మార్చి 18 (వార్త సంధ్య) :** మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట ఆరో వార్డు కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత క్రాంతి మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ విస్మరించారని జిల్లా అడిషనల్ కలెక్టర్ కు బుధవారం వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మార్చి 17 మంగళవారం మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో ఆరవ వార్డు పరిధిలోని బోయిని పేట్ తెనుగు వాడ, గొల్ల గూడెం, దుబ్బగూడెం లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమము నిర్వహించారు. కానీ ఆరవ వార్డు కౌన్సిలర్ అయిన పోతారబోయిన శ్రీలత క్రాంతి కి సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ ఉల్లంఘించి ఒక బీసీ మహిళ ప్రతినిధినైనా నన్ను కావాలనే తీవ్రంగా అవమానించారు.అయినా నాకు సమాచారం తెలియగానే నేను ఉదయం 6:00 నుండి సాయంత్రం వరకు మున్సిపల్ పరిశుద్ధ కార్మికులతో దగ్గరుండి పనులు చేయించుకుంటూ ఉన్నాను.బోయిన్ పేటలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మున్సిపల్ కార్యాలయం నుండి అధికారికంగా ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. కానీ అందులో ప్రజలతో ఎన్నుకోబడ్డ ఈ 6వార్డు కౌన్సిలర్ అయిన నన్ను విస్మరించి ఉద్దేశపూర్వకంగానే నా పేరు రాయకుండా నాపై పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి భర్త పేరు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లను మరియు టిఆర్ఎస్ నాయకున్ని కాంగ్రెస్ నాయకులు అని వారి పేర్లను మాత్రమే పెట్టి నన్ను తీవ్రంగా అవమానించారు. ఈ కార్యక్రమంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకొని దయచేసి ఇకనుండి ప్రోటోకాల్ ఉల్లంఘించకుండా చూసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ను కోరినారు.

## మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు



**పెద్దపల్లి, మంథని, మార్చి 18 (వార్త సంధ్య ) :** మంథని మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ"చంద్రుపట్ల రాం రెడ్డి జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని వారి నివాసంలో వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ,అనిల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు కొండపక సత్యప్రకాశ్, బోగోజు శ్రీనివాస్, విరబోయిన రాజేందర్, సబ్బాని సంతోష్, తోట మధుకర్, బోయిని నారాయణ, రాపర్తి సంతోష్,చిలువేరు సతీష్, నరమల్ల కృష్ణ, ఎడ్ల సదాశివ్, రేపక శంకర్, ఎల్కా సదానందం, సామల అశోక్, మురళి కృష్ణ, బూడిద విష్ణు, విష్ణు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరు విజయం సాధించాలి

### కాకతీయ పాఠశాలలో ముందస్తుగా తెలుగు సంవత్సరం వేడుకలు ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి




**పెద్దపల్లి, మంథని, మార్చి 18 (వార్త సంధ్య) :** తెలుగు సంవత్సరం ఉగాది వేడుకలు కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర వేడుకలను అత్యంత వైభవంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ముందస్తుగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఉగాది పచ్చడి, భక్ష్యాలు అందరికీ పంపిణీ చేశారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవల దేవదత్ అధ్వర్యం లో సీ.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ.



**విస్సన్నపేట, మార్చి 18 (వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :**విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామానికి చెందిన జె కృష్ణయ్య కు ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని కార్యాలయం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసారు.ఈ కార్యక్రమం లో ఎ.పి. ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ సేవల దేవదత్, విస్సన్నపేట మండలం టి.డి.పి. అధ్యక్షులు రాయల సుబ్బారావు,మండల నాయకులు మరియు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతి యువకులకు నిరుద్యోగ భృతి రూ.4000లు ఇవ్వాలని తెలంగాణ గ్రాడ్యుయేషన్ ఫెడరేషన్ అధ్యక్షులు నాగేందర్ గౌడ్ డిమాండ్ చేశారు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చి 18 :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయవద్దని ఆయన కోరారు రాష్ట్రంలో కమిటీ వేయడం జరిగిందని జిల్లాలోనూ మనలోనూ గ్రామ స్థాయిలో నిరుద్యోగ భృతి కల్పించే వరకు కమిటీలు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు ఆకునూరిమురళి నివేదిక ఏమైందని ఆయన ప్రశ్నించారు మహబూబాబాద్ మహబూ మహబూబ్ నగర్, వరంగల్ తదితర జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు విద్యార్థి సంఘాల అంతా కూడగొట్టి వారిలో చైతన్యం తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నేతలు ఆదిత్య రాజశేఖర్ రవీందర్ రాఘవేందర్ రెడ్డి రమేష్ రెడ్డి ఫణిందర్ రెడ్డి శేఖర్ జ్యోతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సేవాలాల్ విగ్రహాన్ని మందిరాన్ని హైదరాబాద్ చివరి ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కుర్రమూతులాల్ నాయక్ డిమాండ్ చేశారు.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చి 18 :** సేవాలాల్ మహారాజ్ విగ్రహం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు లంబాడీల హృదయాలను గాయపరుస్తున్నాయని ఆయన విమర్శించారు హైదరాబాదులోనే సింగపూర్ చూపిస్తా అంటాడు మన ముఖ్యమంత్రి అదే సింగపూర్ లాంటి హైదరాబాదులో మా దేవుడు సేవాలాల్ మహారాజ్ గురించి ఎందుకు చూడకూడదని ఆయన ప్రశ్నించారు లంబాడి కోరిన చోటనే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు సేవాలాల్ మహారాజ్ బంజారా యూనివర్సిటీని ఏర్పాటు చేసి ఉన్నత విద్యను బంజారాలకు అందించాలని లైబ్రరీ ఇంజనీరింగ్ కాలేజ్ మెడికల్ కాలేజ్ పీజీ కాలేజ్ నర్సరీ నుంచి పీజీ వరకు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని అభిషేక్ డిమాండ్ చేశారు హైదరాబాదులోని వంద ఎకరాల భూమి కేటాయించి సంక్షిత గౌరవం కల్పించాలని ఆశిస్తామని బంజర్ల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సేవలాల్ సేన వ్యవస్థాపకులు ముఖ్య సంజీవ్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్సై నాయక్ లంబాడ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ భరత్ చరణ్ ఓయూ నేత కటక రాజు సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కుర్ర మోతిలాల్ నాయక్ నిజాంబాద్ శివరాం మహారాజు లంబాడ సేన రాష్ట్ర అధ్యక్షులు బాలు నాయక్ ఆల్ ఇండియా సేవ బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు విష్ణు నాయక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు,

## రాయికల్ 9వ వార్డులో ప్రజాపాలన -ప్రగతి బాట భాగంగా తడిచెత్త పొడిచెత్త వేరు చేయడంపై అవగాహన.



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 18 (వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా 9వ వార్డ్ లో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ , కమిషనర్ కీర్తి నాగరాజు,వార్డు కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులు డ్రైనేజీ పేరుకుపోయిన చెత్తను తొలగించి మరియు ఖాళీ స్థలాలుచెత్తాచెదారాన్ని , పిచ్చి మొక్కలను తొలగింపు వంటి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని చిన్న భూమయ్య, బత్తిని నాగరాజు, మచ్చ శేఖర్,కాసావేణి రాజేష్, బొద్దుల శివ కుమార్, వట్టిమల రాజు, వార్డు అధికారి సుష్మ, ఆర్పి శ్యామల,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చి 18 :** తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస రావు గౌడ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "ఉగాది అనేది కొత్త ఆశలు, సంతోషం, అభివృద్ధి అవకాశాలకు నాంది పలికే పర్వదినం. ఇది మన జీవితంలో సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఉగాది పచ్చడి లాగా జీవితం కూడా విభిన్న రుచులతో నిండి ఉంటుంది" అని ఆయన తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, వ్యవసాయాభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం కలగాలని కాసాని శ్రీనివాస రావు గౌడ ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి ఐక్యత, సాంప్రదాయ విలువలు, సమిష్టి కృషి ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా యువత తమ బాధ్యతను గుర్తించి, నిబద్ధతతో, నిజాయితీతో రాష్ట్రం, దేశ భవిష్యత్తు నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. "ఈ ఉగాది ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త విజయాలను తీసుకురావాలి. ప్రజలకే కేంద్రంగా ఉన్న న్యాయ సమ్మతమైన, అభివృద్ధి దిశగా మనం కలిసి ముందుకు సాగుదాం" అని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రతి పౌరుడి ఆకాంక్షలను నెరవేర్చేందుకు జై స్వరాజ్ పార్టీ కట్టుబడి ఉందని కేఎస్ఆర్ గౌడ పునరుద్ఘాటించారు.

అందరికీ ఉగాది శుభాకాంక్షలు! ?

## బొప్పాపూర్ గ్రామంలో బహిరంగ మలవిసర్జనపై కఠిన నిషేధం

**దుబ్బాక ప్రతినిధి మార్చి 18(వార్త సంధ్య ) సిద్దిపేట జిల్లా భుంపల్లి మండలం :** బొప్పాపూర్ గ్రామంలో బహిరంగ మలవిసర్జనను పూర్తిగా నిషేధిస్తూ గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ ప్రకటించారు. గ్రామ పరిశుభ్రత మరియు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రేపటి నుండి ఈ నిబంధనలు కఠినంగా అమలు చేయబడతాయని, ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేస్తే వారిపై జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రస్తుతం చెరువులో ఉపాధి హామీ (జు+టా) పనులు కొనసాగుతున్నందున చెరువు పరిసర ప్రాంతాల్లో మలవిసర్జన పూర్తిగా నిషేధించబడింది. గ్రామ ప్రజలందరూ తమ ఇళ్లలోని మరుగుదొడ్లను మాత్రమే ఉపయోగించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని సర్పంచ్ కోరారు. గ్రామ పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## పెద్ద చీకోడ్ వాసి కూకట్‌పల్లి ట్రాఫిక్ ఎస్ఐతో గౌడ సంఘ సభ్యుల మర్యాదపూర్వక కలియిక



**దుబ్బాక ప్రతినిధి, మార్చి 18 (వార్త సంధ్య):** దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామానికి చెందిన కూకట్‌పల్లి ట్రాఫిక్ ఎస్ఐ తౌడ సత్యనారాయణ ని చీకోడ్ గౌడ సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌడ సంఘ అధ్యక్షులు కాసారం వెంకటేష్ గౌడ్ , సభ్యులు కాసారం వెంకటస్వామి గౌడ్, దొడ్ల కిషన్ గౌడ్ పాల్గొన్నారు.సంఘ సభ్యులు ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి విధి నిర్వహణలో చూపుతున్న సేవలను అభినందించారు.

# దివ్యాంగ శక్తి పథకాన్ని జెండా ఊపి ప్రారంభించిన శావల దేవదత్.



**తిరువూరు,మార్చి17(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం.** తిరువూరు బస్ స్టాండ్ లో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని జెండా ఊపి ప్రారంభించారు ఏపీ ఆర్గానిక్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్.ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని కూటమి నేతలతో కలిసి ఆయన ప్రారంభించారు.ఇ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో 11.16లక్షల మంది దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించింది.దివ్యాంగ శక్తి పథకంకు 40శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉండేవారు అర్హులు.పల్లె వెలుగు అల్ట్రా పల్లె వెలుగు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వారు ఉచితంగా ప్రయాణించొచ్చు.అల్ట్రా డీలక్స్ అంతర్ రాష్ట్ర సర్వీసులు తదితర వాటిల్లో 50శాతం రాయితీపై ప్రయాణ సౌకర్యం ఉంటుంది,వందశాతం మానసిక రోగులు అంధత్వం ఉన్నవారితోపాటు ఎస్కార్ట్ గా వచ్చే వారు కూడా ఉచితంగా బస్సులో ప్రయాణించొచ్చు.అంధులతో పాటు ఆర్థో మూగ చెటివి లెప్రసీ మానసిక వ్యాధిగ్రస్థులు దీర్ఘకాలిక రోగులు తలసీమియా బాధితులు ఇలా 21 కేటగిరీల్లో ఉన్నవారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అవకాశం ఉంటుంది. ఉచిత బస్సు ప్రయాణం పాస్‌లు పొందాలంటే ఆర్టీసీ అధికారులను సంప్రదించాలి. సదరం ధ్రువీకరణ తప్పనిసరి అందులో 40శాతం, అంతకు మించి ఉండాలి. ఇతరత్రా ధ్రువపత్రాలు అందిస్తే పాస్ మంజూరు చేస్తారు. ఆన్‌లైన్ ద్వారానూ పొందొచ్చు బస్సులను సులువుగా ఎక్కేందుకు స్టాండ్ లలో ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నారు అని అయానా పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె మనోజ ఆర్టీసీ డిఎం,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, నాళ్ళా సురేంద్ర,తెదేపా నేతలు కిలారు శివరామకృష్ణ,మోదుగు వెంకటేశ్వర రావు, దుక్కిపాటి కాశీ వరప్రసాద్, తుళ్ళూరి.అనిల్ సీతారామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జంగాల మురళీ, శ్రీ వెంకటాచల స్వామి వారి దేవస్థానం చైర్మన్ పర్వతం శ్రీనివాసరావు,పరిసే సీతారామలింగేశ్వరరావు,మూడు దుర్గారావు,భవానీ ,షేక్ హుస్సేన్ గోదా రామశేఖర్,కందిమళ్ళ సాయి సుమిత్, జనసేన పార్టీ నాయకులు లింగినేని సుధాకర్ ,గుడిమెట్ల వెంకటరామారావు,(రామ్ లక్ష్మణ్)శీను,దాడి సుబ్బా రావు,షేక్ షాహీన్ మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు పక్క ప్రణాళిక సిద్ధం...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**334 కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగి ధాన్యం కొనుగోలు**

**డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి 2 కోట్ల 18 లక్షల వసూళ్లు**

**పౌర సరఫరాల శాఖ పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి18( వార్త సంధ్య) :** నాణ్యమైన ధాన్యం కొనుగోలుకు పక్క ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పౌర సరఫరాల శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యాసంగి 2025-26 సీజన్ కు సంబంధించి దాదాపు 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 334 సెంటర్ల ద్వారా కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, కోటి 12 లక్షల 59 వేల గన్నీ సంచులు మనకు అవసరం అవుతాయని, కొనుగోలు సెంటర్ లలో మౌలిక సదుపాయాల కల్పన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 2024-25 వానాకాలం సంబంధించి 100 శాతము యాసంగీ సంభందించి 93 శాతము ,2025-26 వాన కాలము సంబంధించి 28 శాతము సీఎం ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పూర్తయిందని అన్నారు, 2014-15 నుండి 2023-24 సంవత్సరములకు సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) బకాయి పడిన 48 రైసు మిల్లులు గుర్తించి గత పది రోజులలో 2 కోట్ల 18 లక్షల రూపాయలు డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుండి వసూలు చేయడం జరిగిందని అన్నారు. పెండింగ్ బాకాయిలు త్వరితగతిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల చెల్లించాలని, లేని యెడల డిఫాల్ట్ రైస్ మిల్లర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రెవెన్యూ రికవరీ చట్టం అమలు చేయడం జరిగిందని, మిగిలిన మిల్లులపై కూడా తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కే. శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం.శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సిగలో మరో మణిహారం

**22న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం**

**రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట కర్మాగార ప్రాంతం**

**ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు ప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల**

**స్పీకర్, చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులందరికి ఇప్పటికే ఆహ్వానాలు అందచేసిన మంత్రి తుమ్మల**

**వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాలకు సంబంధించి ఏర్పాటు కానున్న 150 స్టాల్స్**

**22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం.**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి 18 :** రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శన శాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ఈ నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుంది. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుంది. రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్దతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి డిమాండ్**



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ మార్చి 18 (వార్త సంధ్య):** జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యాప్తంగా మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రాయికల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో మొక్కజొన్న క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ. 2,400 ఉండగా, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు బయట ప్రైవేట్ వ్యాపారులకు రూ. 1,700 నుండి రూ. 1,800 మధ్యలో అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రతి రైతు క్వింటాల్‌కు సుమారు 600 రూపాయల మేర భారీగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకుంటూ రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని, ప్రభుత్వం స్పందించి తక్షణమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతులు మరింత ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు నాయకులు పాల్గొన్నారు....

## మంథని శ్రీ శిశు మందిర్ పాఠశాల లో ఉగాది ముందస్తు వేడుకలు



**మంథని పెద్దపల్లి మార్చి 18 (వార్త సంధ్య ) :** మంథని శ్రీ శిశు మందిర్ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు బుధవారం నిర్వహించారు. శ్రీ పరభావ సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన చార్యులు నాంపల్లి సంధ్య, విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి సంయోజిక రావి కంటే రేణుక, భూపతి రత్నాంజలి,మరియు పోషకులు, టీచర్ లు విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ పరాభావ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

ఈ పరాభావ నామ సంవత్సరంలో మీ కుటుంబానికి ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం మరియు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.కొత్త సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. మీ.ఆలేటి రంగేశ్వరి నాయుడు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు.

# 2బిహెచ్‌కే ఇండ్లలో నివాసం లేకుంటే రద్దు



:కలెక్టర్ సి. నారాయణ రెడ్డి హెచ్చరిక మార్చి 31లోపు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

కేటాయించిన ఇండ్లలో తప్పనిసరిగా నివాసం ఉండాలని సూచన

మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులకు ఆదేశాలు

**రంగారెడ్డి జిల్లా బ్యూరో , మార్చి 17 (వార్త సంధ్య) :** డబుల్ బెడ్ రూమ్ (2బిహెచ్‌కే) ఇండ్లు పొందిన లబ్ధిదారులు తప్పనిసరిగా తమకు కేటాయించిన ఇండ్లలో నివాసం ఉండాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. ఇప్పటికే ఇండ్లు కేటాయించబడినప్పటికీ నివాసం ఉండని వారి ఇండ్లను నోటీసులు జారీ చేసి రద్దు చేయనున్నట్లు హెచ్చరించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 31లోపు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలో పూర్తి అయిన మరియు నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులైన పేదలను ఎల్2 లిస్ట్ ఆధారంగా ఎంపిక చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసిన లిస్ట్‌కు జిల్లా మంత్రి ఆమోదం తీసుకొని గజిటెడ్ అధికారుల ద్వారా ధృవీకరణ చేయాలని తెలిపారు.ఇప్పటికే ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఈ నెల 31లోపు తమ ఇళ్లలో నివాసం ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. లేనిపక్షంలో ఏప్రిల్ మొదటి వారంలో ఆ ఇండ్ల కేటాయింపులను రద్దు చేసి కొత్త లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.అన్ని హౌసింగ్ కాలనీలలో విద్యుత్, త్రాగునీరు, పరిశుభ్రత వంటి మౌలిక వసతులను కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే ఖాళీగా ఉన్న భూములను గుర్తించి కొత్త ఇండ్ల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో ఉన్న దుకాణాలను వేలం వేసి వచ్చిన నిధులను కాలనీల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సమన్వయంతో పని చేసి గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ డి. చాంప్లా నాయక్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ ప్రాజెక్టులకు మోర్త్ కొర్రీలు

ఎంపీల చొరవతో మంజూరయ్యే అవకాశం!

ఆకివీడు-దిగమర్రు, అమలాపురం-రావులపాలెం, పట్టిసీమ-కొవ్వూరు

పెదన-లక్ష్మీపురం హైవేల విస్తరణల్లో జాప్యం

డీపీఆర్ సహా ప్రతిపాదనలు వెళ్లినా సరే మోర్త్ కొర్రీలు

ఎంపీలు చొరవ చూపితే మంజూరయ్యే అవకాశం



వార్షిక ప్రణాళిక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సమావేశాలు మరో రెండు వారాల్లో ముగియనున్నాయి. ఈ ప్రణాళికలో ప్రధానంగా ఆకివీడు-దిగమర్రు, అమలాపురం-రావులపాలెం, పట్టిసీమ-కొవ్వూరు, పెదన-లక్ష్మీపురం హైవేల విస్తరణకు గాను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కు ప్రతిపాదనలు వెళ్లి కొన్ని నెలలు గడుస్తోంది.వీటికి సంబంధించి సాంకేతిక, ఆర్థిక అనుమతులను ఇవ్వాల్సిన సంబంధిత ఉన్నతాధికారులు సాకులు చెబుతూ పనుల్లో జాప్యం చేస్తున్నారు. అదే విధంగా నాలుగు వరుసలతో ప్రతిపాదించినట్లయితే రెండు వరుసలను కుదించాలని, మరికొన్ని చోట్ల అయితే అసలు బైపాస్‌లే వద్దని ఇలా అనేక కారణాలను చూపిస్తూ ప్రాజెక్టులను మంజూరు చేయకుండా అధికారులు ఆలస్యాన్ని చేస్తుండటం గమనార్హం. ఇటువంటి కీలకమైన పరిణామం సంతరించుకున్న నేపథ్యంలో ఏపీకి చెందినటువంటి ఎంపీలు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ అధికారులపై ఒత్తిడి చేసినట్లయితే ప్రాజెక్టులు త్వరితగతిన మంజూరయ్యేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**సివిల్ పనుల విలువ రూ.900 కోట్లు:** అంతేకాకుండా ప్రధానంగా ఆకివీడు-ఉండి-భీమవరం-దిగమర్రు మధ్యలో గల 43 కిలోమీటర్ల హైవేని నాలుగు వరుసలతో విస్తరించనున్నారు. ఇందులో సివిల్ పనుల విలువ రూ.900 కోట్ల వరకు ప్రతిపాదించడం గమనార్హం. ఇందులోని ముఖ్యంగా ఆకివీడు, ఉండి వద్ద బైపాస్‌లను నిర్మించే విధంగా ప్రణాళిక ఉంది. అయితే మోర్త్ ఉన్నత అధికారులు ఈ రెండు బైపాస్‌లనేవి వద్దని అంటున్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి రోడ్డునే మరో నాలుగు వరుసలుగా విస్తరించినట్లయితే సరిపోతుందని అభిప్రాయుడుతున్నారు.ఈ విధంగా చేసినట్లుయితే ఆకివీడు, ఉండి పరిధిలోని రోడ్డు పక్కనున్నటువంటి దాదాపు 300 ఇళ్లను తొలగించాల్సిన పరిస్థితి వస్తుంది. దీనికితోడు భూసేకరణ సమస్య రానే వస్తుంది. అయినప్పటికీ మోర్త్ అధికారులు మాత్రం బైపాస్‌లు లేకుండా మళ్లీ ప్రతిపాదనలను తయారుచేయాల్సిందిగా సూచిస్తున్నారు. దాంతోపాటు జీలుగులపల్లి నుంచి బుట్టాయగూడెం, కన్నాపురం, పట్టిసీమ మీదుగా కొవ్వూరు వరకు 87 కిలోమీటర్ల హైవే ఉంది.

**పరిశీలించిన తర్వాత ప్రతిపాదనలు:** ఇందులోని నాలుగు ప్యాకేజీలు ఉండగా దాదాపు 45 కిలోమీటర్ల మేర రెండు ప్యాకేజీల్లో విస్తరణ జరుగుతోంది. మిగిలిన బుట్టాయగూడెం-కన్నాపురం మధ్యలో 20 కిలోమీటర్లు, పట్టిసీమ-కొవ్వూరు మధ్య 22 కిలోమీటర్లు సైతం 10 మీటర్ల వెడల్పుతో రెండు వరుసలుగా విస్తరణకు డీపీఆర్‌ను సిద్ధం చేసి పంపారు. అయితే ఇందులో పట్టిసీమ-కొవ్వూరు రోడ్డు పూర్తిగా గొదావరి గట్టుపై ఉంటుండటంతో దీనిని మరో 4 వరుసలుగా విస్తరించేందుకు ఉన్నటువంటి అవకాశాలను పరిశీలించి ఆ తర్వాత మళ్లీ ప్రతిపాదనలు పంపాలని మోర్త్ ఉన్నతాధికారులు పలు సూచనలను చేశారు. అదే విధంగా నది గట్టుపై 4 వరుసలుగా విస్తరించడం కష్టమవుతుందని అధికారులు తర్జనభర్జనలు పడుతున్నారు. కృష్ణాజిల్లాలోని పెదన నుంచి సరాసరి గుడ్లవల్లేరు, గుడివాడ, నూజివీడు, విస్సన్నపేట, మీదుగా తెలంగాణ సరిహద్దులో లక్ష్మీపురం వరకు 118 కిలోమీటర్ల హైవే విస్తరణకు గాను ప్రతిపాదించారు. అందులో పెదన నుంచి నూజివీడు దాటాక అన్నవరం వరకు దాదాపు 78 కిలోమీటర్లు నాలుగు వరుసలుగాను, అదే విధంగా అక్కడ నుంచి లక్ష్మీపురం వరకు 40 కిలోమీటర్లు 2 వరుసలుగా విస్తరించేందుకు ప్రతిపాదనలను చేశారు. దీనికిగాను మొత్తం రూ. 4,245 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్‌ను సిద్ధం చేసి మోర్త్ ఉన్నతాధికారులకు పంపించారు.అయితే ఈ హైవేను విస్తరించవలసిన అవసరం లేదని , గుడ్లవల్లేరు, గుడివాడల వద్ద బైపాస్‌లు నిర్మించినట్లుయితే సరిపోతుందని కొర్రీ వేశారు. బందరు పోర్టు నిర్మాణం పూర్తయినట్లుయితే తెలంగాణలో కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, పాల్వంచ నుంచి పోర్టుకు వచ్చేటటువంటి వాహనాల కోసం ఈ హైవే ఉపయోగకరంగా ఉంటుంది. అయినప్పటికీ మోర్త్ అధికారులు దీనిపై అశ్రద్ధ వహిస్తున్నారు.ప్రధానంగా ఈ నాలుగు ప్రాజెక్టులు ఈ నెలాఖరులోగా అంటే ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో మంజూరు కావాలంటే ఏపీకి చెందినటువంటి ఎంపీలు మోర్త్ ఉన్నతాధికారులపై ఒత్తిడిని తీసుకురావాలి. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు సైతం మోర్త్ అధికారులను సంప్రదించి, ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యతను సవివరంగా వ్యక్తపరిచినట్లయితే నెలాఖరు కల్లా మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయి.**నిర్మాణానికి రూ.500 కోట్ల వ్యయం:** వీటితోపాటు అమలాపురం -రావులపాలెం మధ్యన 31 కిలోమీటర్ల హైవేను పది మీటర్ల వెడల్పుతో రెండు వరుసలుగా విస్తరించే విధంగా ప్రతిపాదించారు. ఇందులోని అమలాపురంలో 5 కిలోమీటర్ల బైపాస్ ఉంది. దీనికిగాను మొత్తం వ్యయం రూ.500 కోట్లు అవుతుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే తాజాగా ఈ ప్రతిపాదనల్లో మార్పులు చేయాల్సిందిగా మోర్త్ ఉన్నతాధికారులు పలు సూచనలను చేసినట్లు సమాచారం.నాలుగు వరుసలతో అమలాపురం బైపాస్‌ను, అదే విధంగా మిగిలిన 26 కిలోమీటర్లు కేవలం ఏడు మీటర్ల వెడల్పుతోనే విస్తరించే విధంగా ప్రతిపాదనను తయారుచేయాల్సిందిగా పేర్కొన్నారు. అమలాపురం-రావులపాలెం మధ్యలో నెలకొన్న వాహనరద్దీని దృష్టిలో పెట్టుకుని 10 మీటర్ల వెడల్పు అవసరమని చెబుతున్నప్పటికీ లక్ష్యపెట్టకపోవడం గమనార్హం.

# సేవలకు గుర్తింపు - ఉత్తమ ఉద్యోగులగు ఉగాది రోజు అవార్డుల ప్రదానం

పోలీసు, అగ్నిమాపక శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్‌పీఎఫ్ అధికారులకు పురస్కారాలు

సేవా పతకాలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

పోలీసులు అందించిన సేవకుగాను గుర్తింపు పతకాలు

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు, అగ్నిమాపక శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు సేవా పతకాలను ప్రకటించింది. ఈ పతకాలు విధి నిర్వహణలో వారు అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ప్రజల సురక్షిత జీవనానికి, శాంతి, నియమాల అమలు, అత్యవసర పరిస్థితుల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ అధికారుల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి కృషికి గౌరవంగా ఈ పతకాలు ప్రకటించడం ఎంతో ప్రాముఖ్యత కలిగిస్తుంది.

**సేవా పతకం ప్రకటించిన ప్రభుత్వం :** పోలీసు శాఖలో 38 మంది అధికారులకు ముఖ్యమంత్రి శౌర్యపతకం, ఏడుగురు అధికారులకు మహోన్నత సేవా పతకం, 72 మంది అధికారులకు ఉత్తమ సేవా పతకం, 60 మంది అధికారులకు కఠిన సేవా పతకం, 318 మంది అధికారులకు సేవా పతకం ప్రకటించబడింది. ఈ పతకాలు వారి ధైర్యం, నిబద్ధత, అంకితభావం ప్రజల సేవలో చూపిన విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా అభివర్ణిస్తాయి. పోలీసు శాఖలోని ప్రతి అధికారికి, వారి సేవలు ప్రజల జీవితాల్లో సురక్షిత వాతావరణాన్ని కల్పించడంలో ఎంత ముఖ్యమో ఈ పతకాలు స్పష్టం చేస్తున్నాయి.అగ్నిమాపక శాఖలో కూడా ఆరుగురు అధికారులకు ఉత్తమ సేవా పతకం, 50 మంది అధికారులకు సేవా పతకం ప్రకటించారు. అగ్నిమాపక శాఖలో పనిచేస్తున్న అధికారులు అగ్నిప్రమాదాలు, సహాయక చర్యలు , ఇతర అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల ప్రాణాలను రక్షించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వారి సేవలకు ఈ గుర్తింపు మరింత ఉత్సాహాన్ని అందిస్తుంది.విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగంలో ఇద్దరు అధికారులకు మహోన్నత సేవా పతకం, ఐదుగురు అధికారులకు ఉత్తమ సేవా పతకం, 20 మంది అధికారులకు సేవా పతకం ప్రకటించారు. ఈ విభాగం అవినీతి నిరోధక చర్యలు, నియమాల అమలు, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధానంలో కీలక పాత్ర పోషిస్తోంది. వారి విధులలో చూపిన అంకితభావం, నిష్ఠకు ఈ పతకాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.ఎస్పీఎఫ్ విభాగంలో ఆరుగురు అధికారులకు ఉత్తమ సేవా పతకం, 26 మందికి సేవా పతకం వరించింది. ముఖ్యమంత్రి భద్రతా బాధ్యతలతో కూడిన ఈ విభాగం సిబ్బంది తీవ్ర భద్రతా పరిస్థితులలో కూడా నిబద్ధతతో పని చేస్తూ, ముఖ్య నాయకుల సురక్షిత నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.



**మధుసూదన్‌కు ప్రత్యేక గుర్తింపు :** ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య భద్రతాధికారిగా , సీఎం స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ కె.మధుసూదన్‌కు మహోన్నత సేవా పతకం లభించింది. 1996లో ఎస్సైగా విధుల్లో చేరిన మధుసూదన్ అంచెలంచెలుగా డీఎస్పీ స్థాయికి ఎదిగారు. 2019 నుంచి చంద్రబాబు వద్ద సీఎస్‌వోగా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ పతకం లభించింది.

**గిరిబాబుకు ఉత్తమ సేవా పతకం :** ముఖ్యమంత్రి చంద్రబాబు వాహన శ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ ఎస్సై ఏవీఎస్ గిరిబాబుకు ఉత్తమ సేవా పతకం లభించింది. 1990లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన గిరిబాబు ప్రస్తుతం ఏఆర్ ఎస్సైగా ఉన్నారు. 15 ఏళ్లుగా చంద్రబాబు వాహన శ్రేణిలో డ్రైవర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ పతకాలు పోలీసు, అగ్నిమాపక, విజిలెన్స్ ఎస్పీఎఫ్ విభాగాల అధికారుల జీవితాల్లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయి. ప్రజల శాంతి, భద్రతకు వారు పని చేస్తూ, మరింత ఉత్తమ సేవలు అందించేలా ఈ ప్రోత్సాహంగా మారుతుంది.

# రీల్స్ నచ్చి ప్రేమ వివాహం యూట్యూబర్‌ను హత్య చేసిన భర్త

యూట్యూబ్ రీల్స్ చూసి ప్రేమించిన యువకుడు

10 నెలల క్రితమే వివాహ బంధంలోకి అడుగు

కట్నం డబ్బుల కోసం భార్యను చంపిన భర్త

కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు



సోషల్ మీడియాలో రీల్స్ వారిద్దరినీ కలిపింది. ఇద్దరూ ప్రేమించుకుని వివాహం చేసుకున్నారు. ఎంతో ఆనందంగా జీవించాల్సిన ఆ కుటుంబంలో చిన్నపాటి గొడవ దారుణ హత్యకు దారితీసింది. ఆమె భర్త హంతకుడిగా మారి, నాలుగు నెలల గర్భవతి అని కూడా చూడకుండా తన భార్యను హత్య చేశాడు. ఈ సంఘటన జగిత్యాల జిల్లాలో సంచలనంగా మారింది.పోలీసుల వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి గత కొంతకాలం నుంచి యూట్యూబర్‌గా ఉంది. సోషల్ మీడియాలో వైష్ణవి రీల్స్ చూసి కోరుట్ల పట్టణానికి చెందిన హరిబాబు అనే యువకుడు వైష్ణవిని ప్రేమించాడు. ఆ ఇష్టంతో వాళ్లు పది నెలల క్రితమే వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. అయితే వీరి పెళ్లి కుటుంబ సభ్యులకు ఇష్టం లేకపోవడంతో ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయారు. అయితే వైష్ణవి తల్లిదండ్రులు బిడ్డ పడుతున్న కష్టాన్ని చూడలేక తమ ఇంట్లోనే ఆశ్రయం కల్పించారు.

**కత్తితో హత్య చేసి పరారైన భర్త :** దీంతో ఇద్దరి మధ్య ప్రేమ మరింత పెరిగి, సంతోషంగా ఉండే సమయంలో విధి వెక్కిరించింది. సోమవారం రాత్రి ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవ అయింది. ఆ తర్వాత ఏమైందో తెలియదు కానీ భర్త హరిబాబు తన భార్య నాలుగు నెలల గర్భిణీ అని కూడా చూడకుండా వైష్ణవిని కత్తితో హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి వైష్ణవి రక్తపు మడుగులో విగత జీవిగా పడి ఉంది. దీంతో ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వైష్ణవి మరణాన్ని తట్టుకోలేక కుటుంబ సభ్యులు ఆగ్రహ జ్వాలలతో ఊగిపోతున్నారు. తన కుమార్తెను హత్య చేసిన అతడిని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.“10 నెలల క్రితం వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత కూడా మాదాపూర్‌లోని అమ్మాయి వాళ్ల ఇంట్లోనే ఉండేవారు. అబ్బాయి గతంలో కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిసింది. వీరిద్దరూ గత కొంతకాలంగా యూట్యూబ్‌లో రీల్స్ చేసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగించే వారని విచారణలో తేలింది. అలాగే వారి పరిచయం కూడా రీల్స్ ద్వారానే అయింది. రీల్స్ చూసే అమ్మాయిని ఇష్టపడ్డట్లు తెలుస్తుంది. అయితే వీరి పెళ్లికి ఇంట్లో వాళ్లు ముందుగా ఒప్పుకోకపోయినా, ఇద్దరిది ఒకటే కమ్యూనిటీ కావడంతో తర్వాత అంగీకరించారు. ఆ తర్వాత అమ్మాయి వాళ్ల ఇంటి వద్దనే ఉండేవారు.

**యువతకు పోలీసుల సూచనలు :** మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు. నిందితుడు హరిబాబు కోసం పోలీసులు మూడు బృందాలుగా గాలిస్తున్నారు. హత్య చేసిన తర్వాత హరిబాబు తన సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పారిపోయాడు. త్వరలో నిందితుడిని పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు. సాధ్యమైనంత వరకు యువత సోషల్ మీడియాకు దూరంగా ఉండి, తల్లిదండ్రుల మాట వింటూ సమాజానికి ఉపయోగపడే విధంగా పని చేయాలని సూచించారు. అనవసరమైన ఈ సోషల్ మీడియా భ్రమలో పడి జీవితాన్ని ఛిన్నాభిన్నం చేసుకొని చిన్న వయసులోనే వివాహాలు చేసుకుని జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ముందు ఇంకా చాలా భవిష్యత్తు ఉంటుందన్నారు. సోషల్ మీడియాలోని రీల్స్ మాయలో పడి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఆలోచించాలని సీఐ హితవు పలికారు.“కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మాదాపూర్ గ్రామంలో వైష్ణవి అనే 20 ఏళ్ల అమ్మాయిని, ఆమె భర్త హత్య చేసి పారిపోయాడని వైష్ణవి తండ్రి దుర్గాప్రసాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ అమ్మాయిని గత కొంత కాలంగా కట్నం కోసం వేధిస్తూ మంగళవారం తెల్లవారుజామున ఆమెను చంపేసి పారిపోయాడని ఫిర్యాదు చేశారు. దీంతో డౌరీ డెత్ కింద కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నాం. ప్రస్తుతానికి నిందితుడు పరారీలో ఉన్నాడు. అతడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. సాధ్యమైనంత తొందరగా నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుంది. అలాగే ఈ కేసులో ఇంకెవరైనా ఉన్నారా? అని కూడా కుటుంబంలోని అందరినీ విచారణ చేసి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటాము.“ - సురేశ్ బాబు, సీఐ, కోరుట్ల

# హైదరాబాదీ హలీమ్ క్రేజ్ - రుచికి అభిమానులు ఫ్రీజ్

రంజాన్ మాసంలోనే దొరికే హలీమ్‌కు విపరీతమైన క్రేజ్

సాయంత్రం అయితే చాలు హలీమ్ బట్టీల ముందు కొనుగోలుదారుల క్యూలు

దేశ, విదేశాల్లోనూ హలీమ్ భారీగా డిమాండ్ ఉందంటున్న నిర్వాహకులు



రంజాన్ అనగానే మనందరికీ ముందుగా గుర్తొచ్చేది హలీమ్. బిర్యాణి తదితర ఆహారాలు ఏడాదంతా దొరికినా హలీమ్ మాత్రం కేవలం రంజాన్ మాసంలోనే దొరుకుతుంది. అందుకే చిన్నా, పెద్దా తేడా లేకుండా అంతా ఇష్టంగా ఆరగిస్తారు. సాయంత్రం అయిందంటే చాలు నగరాల్లో హలీమ్ ఘుమఘుమలతో ముక్కుపుటాలు అదురుతాయి. కులమతాలకు అతీతంగా అందరూ ఆరగించే హలీమ్

**భారీ సంఖ్యలో ఫ్యాన్స్‌ను సంపాదించుకున్న హలీమ్ :** రంజాన్ వచ్చిందంటే చాలు హలీమ్‌కు ఉండే క్రేజ్ అంతా ఇంతా కాదు. తరతరాలుగా హైదరాబాద్‌కే ప్రత్యేకంగా ఉన్న హలీమ్ కొన్నేళ్లుగా దేశ, విదేశాల్లోనూ విపరీతమైన ఫ్యాన్స్‌ను సంపాదించుకుంది. రంజాన్ మాసంలో రోజంతా ఉపవాసం ఉన్న ముస్లింలు శరీరానికి అవసరమైన ప్రోటీన్, ఇతర పోషకాల కోసం దీన్ని తీసుకుంటారు. ప్రత్యేకమైన తయారీ విధానం, అద్భుతమైన రుచితో కూడిన హలీమ్‌ను ఆస్వాదించేందుకు చిన్నా, పెద్దా, యువత అంతా ఇష్టంగా ఆరగిస్తారు. పేరొందిన రెస్టారెంట్ల ముందు బారులు తీరి మరీ హలీమ్‌ను తింటారు. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఇంటికి తెప్పించుకుని ఆరగించే వారి సంఖ్య సైతం ఎక్కువగానే ఉంటుంది. 320 రూపాయల నుంచి 7 వేల వరకు ధర పలుకుతున్న హలీమ్‌కు విదేశాల్లోనూ డిమాండ్ బాగా పెరిగింది.

**రోజుకు 15 నుంచి 25 వేల కిలోలు :** ఏదైనా వంటకం గంట నుంచి రెండు గంటలలో తయారవుతుంది. కానీ, హలీమ్ సంగతి మాత్రం డిఫరెంట్. ప్రత్యేకంగా రూపొందించిన బట్టీలో, విశాలమైన గిన్నెలలో కట్టెల పొయ్యిపై దాదాపు 10 గంటల పాటు ఉడికించి తయారు చేస్తారు. భారీ ఎత్తున తయారు చేసే హలీమ్‌తో వేల మందికి ఉపాధి సైతం లభిస్తుందని హోటళ్ల నిర్వాహకులు చెబుతున్నారు. రోజుకు 15 నుంచి 25 వేల కిలోల హలీమ్‌ను విక్రయిస్తామంటున్నారు. విదేశాల్లో ఉన్న వారికి సైతం రుచి చూపించేలా నెల రోజుల పాటు నిల్వ ఉంచేలానూ తయారు చేస్తున్నట్లు వివరిస్తున్నారు.పవిత్ర రంజాన్ మాసంలో హైదరాబాద్ నగర వ్యాప్తంగా హలీమ్ ఆర్డర్లు రికార్డు స్థాయిలో నమోదవుతుంటాయి. గతేడాది దాదాపు 4 లక్షల ఆర్డర్లు వచ్చినట్లు స్విగ్గీ వెల్లడించిన సంగతి తెలిసిందే. గత ఏడాది కంటే ఈసారి ఇంకా అధికంగా అమ్మకాలు జరుగుతాయని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ఏడాది నాలుగు లక్షల ఆర్డర్ల మార్కును దిశగా అమ్మకాలు ఉండబోతాయని హలీమ్ విక్రయదారులు చెబుతున్నారు.

**అరబిక్ నుంచి వచ్చిందే హలీమ్ :** నిజానికి హలీమ్ అనేది మనది కాదు. అరబిక్ నుంచి వచ్చిన వంటకం. ముస్లిం మతస్తులు రోజంతా ఉపవాసం ఉండి సూర్యాస్తమయంలో అల్పాహారంగా దీన్ని తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మాంసం, బియ్యం, మసాలాలు, నెయ్యి, గోధుమలు, డ్రైఫ్రూట్స్ వేసి ఇటుకలతో రూపొందించిన బట్టీలో గంటల తరబడి ఉడికించి మరీ దీన్ని కఠోర శ్రమతో తయారు చేస్తారు. పోషకాలు మెండుగా ఉండే ఈ వంటకం ఉపవాసం చేసేవారికి తక్షణమే కొండంతా శక్తినిచ్చేలా పనిచేస్తుంది.హైదరాబాద్ నిజాం సైన్యంలో చేరిన అరబ్ సైనికులు, నగరంలో స్థిరపడిన అరబ్బులు, పర్షియన్ల ద్వారా హలీమ్ తెలంగాణకు పరిచయమైందన్నది చరిత్రకారుల వాదన. దీనికి ప్రాచుర్యం తీసుకొచ్చింది మాత్రం హద్రమౌత్(ఒకప్పటి దక్షిణ యెమెన్)కు చెందిన సైఫ్ నవాజ్ జంగ్ అనే వ్యక్తి. ఆయన నిజాం నవాబుల ఆస్థానంలో పనిచేసేవారని చరిత్రకారులు తమ పుస్తకాల్లో లిఖించారు. తను ఏర్పాటుచేసే విందులో హలీమ్ వండించి అతిథులకు అద్భుతమైన రుచి చూపించేవారట నవాజ్ జంగ్. అలా నిజాంతోపాటు హైదరాబాదీలకు కూడా ఫేవరెట్ ఫుడ్‌గా హలీమ్ మారిపోయింది. హలీమ్ గురించి 10వ శతాబ్దంలోనే ఓ వంటల పుస్తకంలో రాసుందంటే దాని ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు.

## రాత్రంతా ఉంచిన పాల గిన్నెను 2 నిమిషాల్లో ఎలా శుభ్రం చేయాలో మీకు తెలుసా



రాత్రంతా బయట ఉంచిన పాల గిన్నెను శుభ్రం చేయడం నిజంగా కష్టమే. పాలు విరిగిపోయినప్పుడు లేదా పాలతో గిన్నెలో అలాగే ఉంచినప్పుడు పాలకు సంబంధించిన మీగడ గిన్నెకు గట్టిగా అతుక్కుపోతుంది. సాధారణంగా కడగడం చాలా కష్టం. అయితే, ఈ మరకలను సులభంగా తొలగించగల కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి.

**1. వేడి నీరు, బేకింగ్ సోడా :** ముందుగా గిన్నెలో వేడి నీటిని పోసి కాసేపు నాననివ్వండి. తరువాత 1 టీస్పూన్ బేకింగ్ సోడా చల్లుకోండి. కొద్దిసేపు ఆగి స్పాంజ్ లేదా గట్టి బ్రష్ తో రుద్దండి. ఇది ఎండిన పాలు సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది.

**2**. నిమ్మరసం లేదా వెనిగర్ ఉపయోగించడం నిమ్మరసం లేదా తెల్ల వెనిగర్ సహజ ఆమ్లంగా పనిచేస్తుంది. ఇది పాల ప్రోటీన్ పొరపై బాగా పనిచేస్తుంది. గిన్నెలో నిమ్మరసం లేదా వెనిగర్ పోసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్క్రబ్ చేసి శుభ్రం చేసుకోండి.

**3**. ఉప్పు, వేడి నీరు ఒక సహజ స్క్రబ్బర్. గోరువెచ్చని నీటితో కొంచెం ఉప్పు కలిపి, ఆ నీటితో గిన్నెను నానబెట్టండి. తర్వాత ఎండిన పాలను రుద్దండి.

**4**. ఒక గిన్నెలో కొంచెం డిష్ వాషింగ్ లిక్విడ్, వేడి నీటిని పోసి రాత్రంతా నానబెట్టినట్లయితే, ఉదయం సులభంగా కడగవచ్చు. పాల వాసనను కూడా తొలగిస్తుంది.

**5**. పాత టూత్ బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించండి . మీ చేతులు చేరలేని మూలల్లో పాత టూత్ బ్రష్ ఉపయోగించండి. ఇది మూలలకు అంటుకున్న ఎండిన పాలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది. కడిగిన తర్వాత పూర్తిగా ఆరబెట్టండి. లేకుంటే వాసన అలాగే ఉండవచ్చు. రాత్రిపూట పాల పాత్రను బాగా కడిగితే తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవు. పాలను స్టీల్ లేదా గాజు పాత్రలో నిల్వ చేయడం వల్ల శుభ్రం చేయడం సులభం. ఎండిన పాల గిన్నెను రాత్రంతా శుభ్రం చేయడం మొదట్లో కష్టంగా అనిపించవచ్చు. కానీ పైన పేర్కొన్న చిట్కాలను పాటిస్తే అది సులభం అవుతుంది. మీకు కావలసిందల్లా కొంచెం ఓపిక, సరైన విధానం. మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కొనసాగిస్తే, భవిష్యత్తులో మీరు అలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.

## కష్టాలతో విసిగిపోయారా.. నిజంగా జీవితాన్ని గెలవాలంటే ఇలా మారి చూపించండి



జీవితంలో ఎత్తు పల్లాలు అనివార్యం. అవి మనల్ని బలపరిచే మెట్ల వంటివి. వైఫల్యాలను సవాళ్లుగా, విజయాలను ప్రోత్సాహంగా భావించండి. సానుకూల దృక్పథం, కృషి, సహనంతో జీవిత నిచ్చెనను ఎక్కండి. ప్రతి అడుగు మీకు కొత్త గమ్యాన్ని చూపిస్తుంది. ఈ ఎత్తు పల్లాలను స్వీకరించి, మీ జీవితాన్ని విజయవంతంగా, సంతోషంగా మార్చుకోండి. ఇందుకు ఈ సీక్రెట్ టిప్స్ మీకు ఉపయోగపడతాయి. జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో ఎత్తు పల్లాలు సహజం. విజయాలు, వైఫల్యాలు, సంతోషాలు, బాధలు ఈ ప్రయాణంలో భాగమే. ఈ ఎత్తు పల్లాలు జీవిత మెట్లపై మనం ఎక్కే మెట్ల వంటివి. ప్రతి అడుగు మనల్ని కొత్త అనుభవాల వైపు, బలమైన వ్యక్తిత్వం వైపు నడిపిస్తుంది. జీవితంలోని ఈ ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో ఎలా స్వీకరించాలో, అవి మనల్ని ఎలా ఉన్నతంగా నిలబెడతాయో తెలుసుకుందాం.

### ఎత్తు పల్లాలు.. జీవితంలో అనివార్యం

జీవితంలో ప్రతి వ్యక్తి విజయాలను, వైఫల్యాలను ఎదుర్కొంటాడు. విజయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపితే, వైఫల్యం ఓపికను, సహనాన్ని నేర్పిస్తుంది. ఈ రెండూ లేకపోతే జీవితం రుచిహీనంగా మారుతుంది. ఒక విజయవంతమైన వ్యక్తి కథను చూస్తే, దాని వెనుక అనేక వైఫల్యాలు, సవాళ్లు దాగి ఉంటాయి. ఉదాహరణకు, థామస్ ఎడిసన్ వేల సార్లు విఫలమైన తర్వాతే బల్బును కనుగొన్నాడు. వైఫల్యం అతన్ని ఆపలేదు, బదులుగా కొత్త మార్గాలను చూపించింది.

### వైఫల్యం: ఒక అవకాశం

వైఫల్యాన్ని చాలామంది ప్రతికూలంగా చూస్తారు. కానీ, వైఫల్యం అనేది కొత్త పాఠాలను నేర్చుకునే అవకాశం. ఇది మన బలహీనతలను తెలియజేస్తుంది, మనలో మెరుగైన వ్యక్తిని తీర్చిదిద్దుతుంది. ఒక పరీక్షలో విఫలమైన విద్యార్థి మరింత కష్టపడి, తన లోపాలను సరిదిద్దుకుని విజయం సాధిస్తాడు. అదే విధంగా, వ్యాపారంలో నష్టపోయిన వ్యక్తి కొత్త వ్యూహాలతో మరింత బలంగా తిరిగి వస్తాడు. వైఫల్యం మనల్ని నిరాశపరచడానికి కాదు, మనల్ని మరింత దృఢంగా నిలబెట్టడానికి.

### విజయం: కృషి ఫలం

విజయం అనేది కష్టపడిన వారికి లభించే బహుమతి. ఇది మనలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, విజయం శాశ్వతం కాదు. దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర కృషి, నేర్చుకునే తత్వం అవసరం. ఒక విజయవంతమైన వ్యక్తి తన విజయాన్ని గర్వంగా భావించకుండా, దానిని మరింత ఎదగడానికి ఒక మెట్టుగా భావించాలి. ఉదాహరణకు, ఒక క్రీడాకారుడు ఒక పోటీలో గెలిచిన తర్వాత మరింత కష్టపడి, కొత్త లక్ష్యాలను సాధిస్తాడు.

### ఎత్తు పల్లాలను స్వీకరించడం

జీవితంలో ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో స్వీకరించడం చాలా ముఖ్యం. ఈ క్రింది చిట్కాలు ఈ ప్రయాణంలో సహాయపడతాయి. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావించండి. వైఫల్యం వచ్చినప్పుడు నిరాశ చెందకుండా, దాని నుండి నేర్చుకోండి. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. ప్రతి లక్ష్య సాధన మీకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. విజయం రాత్రికి రాత్రి సాధ్యం కాదు. సహనంతో, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కుటుంబం, స్నేహితులు, గురువుల మద్దతు తీసుకోండి. వారి సలహాలు, ప్రోత్సాహం మీ బలాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

### జీవితాన్ని ఇలా గెలిచేయండి..

జీవితం అనేది ఒక నిచ్చెన లాంటిది. ప్రతి ఎత్తు, ప్రతి పల్లం ఒక మెట్టు. ఈ మెట్లను ఎక్కడానికి ధైర్యం, సహనం, నమ్మకం అవసరం. ఒక మెట్టు జారినా, మరో మెట్టును గట్టిగా పట్టుకోవడం నేర్చుకోవాలి. ప్రతి అడుగు మనల్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి నష్టాలను ఎదుర్కొని, కొత్త వ్యూహాలతో మళ్లీ విజయం సాధించాడు. అదే విధంగా, ఒక విద్యార్థి పరీక్షలో విఫలమై, మరింత కష్టపడి ఉత్తీర్ణత సాధించాడు. ఈ కథలు మనకు ఒకటే చెబుతాయి. మనం ఆగిపోకపోతే ఎత్తు పల్లాలు మనల్ని ఆపలేవు.

# పుదుచ్చేరిలో రాజకీయ ప్రకంపనలు

### ఎల్‌జేకే మరియు డాక్ కన్సల్టింగ్ కూటమి సరికొత్త ఒరవడి




**ఢిల్లీ ప్రతినిధి / పుదుచ్చేరి:** భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ, పుదుచ్చేరిలోని 'లక్ష్య జననాయక కచ్చి' పార్టీ ఏర్పడిన కేవలం రెండు నెలల్లోనే రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర వేసింది. పార్టీ అధికారికంగా ప్రారంభం కావడానికి ముందే క్షేత్రస్థాయిలో పనిచేసిన 'డాక్ కన్సల్టింగ్' అనే పొలిటికల్ అడ్వైజరీ సంస్థ వల్లే ఈ విజయం సాధ్యమైందని భావిస్తున్నారు.ఎల్‌జేకే పార్టీ శైశవ దశలో ఉన్నప్పుడే డాక్ కన్సల్టింగ్ వారితో జతకట్టింది. పార్టీ అధికారికంగా రూపుదిద్దుకోక ముందే, ఈ కన్సల్టింగ్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా డేటా మ్యాపింగ్ మరియు ఇంటింటి సర్వేల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మార్గాలను అన్వేషించింది.పుదుచ్చేరి భౌగోళిక ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ, ఈ పార్టీని చారిత్రాత్మకమైన 'సీ లాంచ్' (సముద్రంలో ప్రారంభం) ద్వారా పరిచయం చేశారు. పుదుచ్చేరిలోని నాలుగు ప్రాంతాలకు సముద్రంతో సంబంధం ఉన్నందున, అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తామని ఇది సూచించింది. ప్రస్తుతం ఈ పార్టీకి 75,000 మందికి పైగా క్రియాశీల సభ్యులు మరియు పటిష్టమైన బూత్ స్థాయి నెట్‌వర్క్ ఉంది. అదనంగా, భారతదేశంలో ప్రత్యేకంగా 'ఏఐ వింగ్' ఏర్పాటు చేసిన అతికొద్ది పార్టీలలో ఇది ఒకటిగా నిలిచింది.అంతర్గత సర్వేల ప్రకారం, పార్టీ ప్రారంభమైన రెండు నెలల్లోనే ఎల్‌జేకే ఓటు శాతం వేగంగా పెరుగుతోంది. ఈ అనూహ్య మార్పుతో పలు రాజకీయ పార్టీలు ఎల్‌జేకేతో సంప్రదింపులు జరుపుతున్నాయి. ఆధునిక సాంకేతికత మరియు నిరంతర ప్రజా సంవాదం ద్వారా, అతి తక్కువ సమయంలోనే ఒక కొత్త ఉద్యమాన్ని శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా మార్చవచ్చని డాక్ కన్సల్టింగ్ యొక్క డేటా ఆధారిత వ్యూహాలు నిరూపించాయి.

## అరటి కాండంలో దాగిన ఆరోగ్య రహస్యం.. కిడ్నీ వ్యాధులున్న వారికి ఇది దివ్యౌషధం



అరటి కాండం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణ, రక్తపోటు నియంత్రణకు అద్భుతమైన ఆహారం. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ కలిగి వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం ఎంతో ప్రయోజనకరం. మొండి వ్యాధులను సైతం తరిమికొట్టేయగల శక్తి దీనికుంది. పలు రకాల ఆరోగ్య సమస్యలకు దీంతో చెక్ పెట్టేయొచ్చు. ఏ సమస్యలకు ఇది ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజంగా దొరికే ఆహార పదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. అరటి కాండం అటువంటి ఆరోగ్య గని. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్న ఈ పదార్థం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణకు అద్భుతంగా తోడ్పడుతుంది. సులభంగా లభించే ఈ ఆహారాన్ని రోజువారీ జీవనంలో చేర్చి శరీరాన్ని ఉత్తేజపరుచుకోండి.

### పోషక విలువలు

అరటి కాండం నీటి శాతం (95%) ఎక్కువగా కలిగి తక్కువ కేలరీలు (100 గ్రా.కు 30 కేలరీలు) అందిస్తుంది. ఫైబర్ (1.5-2 గ్రా./100 గ్రా.), పొటాషియం (300-400 మి.గ్రా.), విటమిన్ బి6, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్స్, ఖనిజాలు కలిగి శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

### జీర్ణక్రియకు సహాయం

అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నివారిస్తుంది. గట్ బ్యాక్టీరియా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### మూత్రపిండాల ఆరోగ్యం

పొటాషియం, నీటి శాతం అధికంగా ఉండటం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. కిడ్నీ స్టోన్స్ నివారణకు సహాయపడుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. మూత్ర మార్గ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రసం రూపంలో తీసుకోవడం ఈ ప్రయోజనాలను పెంచుతుంది.

### బరువు నిర్వహణ

తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి బరువు తగ్గడానికి అనువైనది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆహారంలో సలాడ్‌గా, కూరగా చేర్చడం ప్రయోజనకరం.

### రక్తపోటు నియంత్రణ

పొటాషియం రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. రోజువారీ తీసుకోవడం హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తుంది.

### ఉపయోగించే విధానాలు

అరటి కాండాన్ని కూరగా, సలాడ్‌గా, రసంగా తీసుకోవచ్చు. రసం తయారీకి కాండాన్ని సన్నగా తరిగి, నీటితో కలిపి జ్యూసర్‌లో వేయండి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలపడం రుచిని పెంచుతుంది. కూరలో ఉల్లిపాయలు, మసాలాలతో కలిపి వండవచ్చు.

## వామ్మో ఏనుగు కలలో కనిపించిందా త్వరలో మీకు జరిగేది ఇదేనట





సాధారణంగానే మనందరికీ కలలు రావటం సహజం. అయితే, కొందరికీ కలలో పర్వతాలు .. నదులు .. అడవులు .. జంతువులు కనిపిస్తుంటాయి. అలాంటి కలల్లో అప్పుడప్పుడు పులులు .. సింహాలు, ఏనుగులు కూడా కనిపిస్తుంటాయి. అలాంటి జంతువులు కలలో కనిపించినప్పుడు సాధారణంగానే భయపడుతుంటారు. కొందరు ఆ కలను మరుసటి రోజు ఉదయం ఇతరులతో పంచుకుంటారు. మరికొందరు ఎదుటివారికి చెబితే ఏం జరుగుతుందోననే ఆందోళనకి లోనవుతుంటారు. అయితే కలలో ఏనుగు కనిపిస్తే ఏమౌతుందో తెలుసా..? స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు. స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు. కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు.కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు



చెబుతున్నారు. కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు.అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు.వామ్మో.. ఏనుగు కలలో కనిపించిందా..? త్వరలో మీకు జరిగేది ఇదేనట..!

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

# పోస్టాఫీస్ సూపర్ స్కీమ్

**నెలకు రూ.500 కడితే ఎంతొస్తుందో తెలుసా?**

**సామాన్యులకు ఆర్థిక భద్రతనిచ్చే మంచి పథకం**

**రూ.100తోనే పొదుపు స్టార్ట్ చేయొచ్చు!**



నేటి రోజుల్లో ఉద్యోగం చేసినా, వ్యాపారం చేసినా వచ్చిన ఆదాయంలో ఎంతోకొంత పొదుపు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు మెజార్టీ పీపుల్. భవిష్యత్తులో అత్యవసరంగా ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు వీలుగా పొదుపు మంత్రం ఫాలో అవుతున్నారు. అయితే, ప్రస్తుతం దేశంలో ఎన్నో రకాల సేవింగ్ స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొన్ని లాంగ్ టర్మ్‌తో ఒకేసారి పెద్దమొత్తంలో ఇన్వెస్ట్ చేసే స్కీమ్స్ ఉంటాయి.అవి మాత్రమే కాకుండా సామాన్యులు సైతం నెలనెలా పొదుపు చేసేలా పోస్టాఫీస్‌లో ఒక అద్దిరిపోయే స్కీమ్ అందుబాటులో ఉంది. దీనిలో ప్రతినెలా చిన్న మొత్తాల్లో ఇన్వెస్ట్ చేసి, తక్కువ టైమ్‌లోనే ఒకేసారి ఎక్కువ మొత్తంలో డబ్బు పొందవచ్చు. అలాగే, ప్రభుత్వ హామీతోపాటు మంచి వడ్డీ రేటు కూడా ఉంటుంది. ఇంతకీ, ఏంటి ఆ స్కీమ్? ఒకవేళ నెలకు రూ.500, రూ.1000 కడితే మెచ్యూరిటీ టైమ్‌కు ఎంతొస్తుంది? వంటి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.సామాన్యులూ తమ ఆర్థిక స్తోమత మేరకు నెలనెలా పొదుపు చేసుకునేలా పోస్టాఫీస్ ఈ సూపర్ స్కీమ్‌ను అందిస్తోంది. అదే, "రికరింగ్ డిపాజిట్ స్కీమ్". భారతీయ పౌరులు ఎవరైనా సరే ఈ స్కీమ్‌లో చేరి నెలనెలా తమకు నచ్చినంత డబ్బును ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ప్రస్తుతం 2026, జనవరి-మార్చి త్రైమాసికానికి 6.7శాతం మేర వడ్డీ అందిస్తోంది కేంద్రం. ఇందులో త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ గణిస్తారు. అంటే, వడ్డీపైన వడ్డీ పొందుతారు.

**మెచ్యూరిటీ టైమ్ ఎంత?**

పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ మెచ్యూరిటీ వ్యవధి వచ్చేసి 5 ఏళ్లుగా ఉంది. ఒకవేళ మీరు కావాలనుకుంటే మెచ్యూరిటీ తర్వాత మరో 5 సంవత్సరాలు ఈ పథకాన్ని పొడిగించుకునే వెసులుబాటు ఉంది. ఈ స్కీమ్‌లో మీరు కనిష్ఠంగా రూ.100 నుంచి పెట్టుబడి మొదలు పెట్టవచ్చు. గరిష్ఠంగా ఎంత అనేదానికి ఎలాంటి లిమిట్ లేదు. అంటే, ఎంతైనా పొదుపు చేసుకోవచ్చన్నమాట.

**రూ.20లకే రూ.2 లక్షల ప్రమాద బీమా - ఎవరు అర్హులు, ఎలా చేరాలంటే?**

**నెలకు రూ.500, రూ.1000 కడితే వడ్డీ ఎంతొస్తుందంటే?**

మీరు పోస్టాఫీస్‌లో అందుబాటులో ఉన్న రికరింగ్ డిపాజిట్ అకౌంట్ తీసుకుని నెలనెలా రూ.500, రూ.1000 చొప్పున ఇన్వెస్ట్‌మెంట్ స్టార్ట్ చేశారనుకుందాం. ఈ స్కీమ్ మెచ్యూరిటీ టైమ్ వచ్చేసి ఐదు సంవత్సరాలు. అప్పుడు మీరు 5 సంవత్సరాలు రూ.500 చొప్పున పొదుపు చేసినట్లయితే మెచ్యూరిటీ తర్వాత పెట్టుబడి మొత్తం రూ.30,000 అవుతుంది. ఇక వడ్డీ విషయానికొస్తే ఐదేళ్లకు 6.7శాతం చొప్పున చెల్లిస్తే రూ.5,680 వరకు లభిస్తుంది. అంటే, నెల నెలా 500 కడితే ఐదేళ్లకు వడ్డీతో కలిపి రూ.35,680 వరకు పొందుతారు. అదే, మరో 5 సంవత్సరాలు పొడిగిస్తే వడ్డీతో కలిపి రూ.85,427 వరకు పొందుతారు.ఇక మీరు నెలనెలా రూ.1000 కడుతున్నారనుకుందాం. ఐదేళ్ల పాటు జమ చేస్తే పెట్టుబడి మొత్తం రూ.60 వేలు అవుతుంది. దానిపై వడ్డీ రూ.11వేలు లభిస్తుంది. అంటే, ఐదేళ్లకు చేతికి రూ.71వేలు అందుతాయి. అదే, మరో ఐదేళ్ల పొదుపు కంటిన్యూ చేస్తే పదేళ్ల తర్వాత పెట్టుబడి మొత్తం రూ.1 లక్ష 20 వేలు అవుతుంది. దానిపై వడ్డీ రూ.50 వేల వరకు లభిస్తుంది. మొత్తంగా పదేళ్ల తర్వాత వడ్డీతో కలిపి రూ.1లక్ష 70 వేల వరకు పొందుతారు. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే, 5 సంవత్సరాలకు రూ.11 వేల వడ్డీ లభిస్తుంది. అదే, పదేళ్లు కొనసాగిస్తే వడ్డీనే రూ.50,800 వరకు వస్తుంది.

**ఎలా చేరాలంటే?**

ఈ స్కీమ్ లో చేరాలనుకునేవారు మీకు దగ్గరలోని పోస్టాఫీసుకు వెళ్లి సంబంధిత స్కీమ్ గురించి తెలుసుకోవాలి. అనంతరం సంబంధిత పథకం ఫామ్ నింపి, కావాల్సిన డాక్యుమెంట్లు అందించి కనీస పెట్టుబడి కడితే మీ పేరుపై అకౌంట్ ఓపెన్ చేస్తారు.

# యాపిల్ లేని జీవితాన్ని ఊహించలేను

**పదవీ విరమణ వదంతులకు చెక్ పెట్టిన టిమ్ కుక్**

**పదవి నుంచి తప్పుకుంటున్నాననే వార్తలు వదంతులేనన్న యాపిల్ సీఈవో టిమ్ కుక్**

**అమెరికాలో రానున్న నాలుగేళ్లలో 600 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటన**

**వచ్చే నెలతో 50 ఏళ్లు పూర్తి చేసుకోనున్న యాపిల్ సంస్థ**

**ఏఐ సాంకేతికత తటస్థమైనది, వాడకాన్ని బట్టే దాని ప్రభావం ఉంటుందని వెల్లడి**



టెక్ దిగ్గజం యాపిల్ సీఈవో టిమ్ కుక్ తన పదవీ విరమణపై వస్తున్న ఊహాగానాలకు పూర్తిస్థాయిలో తెరదించారు. ఆ వార్తలన్నీ నిరాధారమైన వదంతులేనని ఆయన కొట్టిపారేశారు. యాపిల్ కంపెనీని నడిపించేందుకే తాను కట్టుబడి ఉన్నానని, ప్రస్తుతానికి తప్పుకునే ఆలోచన లేదని కుక్ స్పష్టం చేశారు. ఏబీసీ న్యూస్‌తో జరిగిన ఒక సంభాషణలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**అదంతా పుకారేనన్న టిమ్ కుక్**

తాను పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ఎన్నడూ చెప్పలేదని, అదొక పుకారు మాత్రమేనని టిమ్ కుక్ అన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా యాపిల్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. "నేను చేస్తున్న పనిని ఎంతగానో ప్రేమిస్తున్నాను. యాపిల్ లేని జీవితాన్ని నేను ఊహించలేను" అని ఆయన భావోద్వేగంగా తెలిపారు. యాపిల్ సంస్థ వచ్చే నెలలో 50వ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న తరుణంలో టిమ్ కుక్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికల గురించి కూడా టిమ్ కుక్ వివరించారు. రాబోయే నాలుగేళ్లలో అమెరికాలో 600 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ పెట్టుబడి ద్వారా ఐఫోన్ గ్లాస్, సెమీకండక్టర్లు వంటి కీలక భాగాల దేశీయ తయారీని పెంచి, గ్లోబల్ సరఫరా గొలుసును బలోపేతం చేస్తామని తెలిపారు. ఇటీవల అమెరికా సుప్రీంకోర్టు కొన్ని టారిఫ్‌లను చట్టవిరుద్ధమని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో టారిఫ్ వాపసులపై న్యాయ ప్రక్రియను నిశితంగా గమనిస్తున్నామని, దాని ఆధారంగానే తదుపరి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.రాజకీయ నాయకులతో తన సమావేశాలపై వస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ.. తాను రాజకీయాలకు కాకుండా వ్యాపార సంబంధిత విధానపరమైన అంశాలకే ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఒక తటస్థ సాంకేతికత అని, దానిని ఎలా ఉపయోగిస్తారన్న దానిపైనే ప్రభావం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. డేటా భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, తమ 'ప్రైవేట్ క్లౌడ్ కంప్యూట్' సిస్టమ్‌తో ఆన్-డివైస్ ప్రాసెసింగ్‌పై దృష్టి సారించినట్లు వివరించారు.యాపిల్ 50 ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ.. "యాభై ఏళ్ల క్రితం, ఒక చిన్న గ్యారేజీలో ఒక గొప్ప ఆలోచన పుట్టింది. సాంకేతికత వ్యక్తిగతంగా ఉండాలనే ఒక సాధారణ భావనతో యాపిల్ స్థాపించబడింది. ఆ నమ్మకమే ప్రపంచాన్ని మార్చేసింది" అని టిమ్ కుక్ తన సందేశంలో పేర్కొన్నారు.

# ఆధార్ కార్డులో "అడ్రస్" తప్పు ఉందా

**మొబైల్‌లోనే నిమిషాల్లో ఇలా మార్చుకోండి!**

**ఆధార్ అడ్రస్ అప్‌డేట్ కోసం ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు**

**మీ ఫోన్‌లోనే ఈజీగా ఛేంజెస్ చేసుకోండిలా!**




మన దేశంలో అత్యంత కీలకమైన డాక్యుమెంట్లలో ఒకటి "ఆధార్ కార్డు". దీని ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఎలాంటి సంక్షేమ పథకాలు పొందాలన్నా, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు.. ఇలా ఎక్కడ ఏ పని జరగాలన్నా ఆధార్ తప్పనిసరి. అయితే, చాలా మంది ఉద్యోగరీత్యా లేదా ఇతర కారణాలతో తరచుగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ అవుతుంటారు. అలాంటి సందర్భాల్లో ఆధార్‌లో అడ్రస్ మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఈ క్రమంలోనే చాలా మంది ఆధార్ అడ్రస్ అప్‌డేట్ కోసం మీ సేవ కేంద్రాలు లేదా ఆధార్ నమోదు కేంద్రాలకు వెళ్లి అక్కడ క్యూలైన్లలో గంటల తరబడి వెయిట్ చేస్తుంటారు. కానీ, మీకు తెలుసా? ఇప్పుడు ఆధార్ అడ్రస్ అప్‌డేట్ కోసం బయట కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేదు. ఇంట్లోనే మీ మొబైల్‌లో ఈజీగా ఆధార్‌లో కొత్త చిరునామాను అప్డేట్ చేసుకోవచ్చు. మరి, ఆ ప్రాసెస్ ఏంటో ఇప్పుడు స్టెప్ బై స్టెప్ వివరంగా తెలుసుకుందాం.భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ ఆధార్ అడ్రస్ అప్‌డేట్ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. కొత్తగా తీసుకొచ్చిన "ఎంఆధార్ యాప్" ద్వారా మొబైల్‌లో నిమిషాల్లోనే అడ్రస్ ఛేంజ్ చేసుకోవచ్చు. అడ్రస్ అప్‌డేట్ కోసం చెల్లుబాటు అయ్యే ఏదైనా ఒక అడ్రస్ ప్రూఫ్ స్కాన్ కాపీ తప్పనిసరి అని గుర్తుంచుకోవాలి. ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్, పోస్టాఫీస్ సేవింగ్ అకౌంట్ స్టేట్మెంట్, కరెంట్ బిల్లు, గ్యాస్ కనెక్షన్ వంటివి వాటిల్లో ఏ ఒక్కటి ఉన్నా సరిపోతుంది.

**ఫోన్‌లోనే ఆధార్ అడ్రస్ ఈజీగా మార్చుకోండిలా :**

ఇందుకోసం ముందుగా మీ మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి "ఎంఆధార్" అనే యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి.

ఆ తర్వాత మీ మొబైల్ నంబర్, ఓటీపీ ఎంటర్ చేసి ఎంఆధార్ యాప్‌లోకి లాగిన్ అవ్వాలి.

అప్పుడు ఓపెన్ అయిన పేజీ పైభాగంలో Register My Aadhar అనే ఆప్షన్ కనిపిస్తుంది.

దానిపై క్లిక్ చేస్తే నాలుగు అంకెల సీక్రెట్ పాస్‌వర్డ్ సెట్ చేసుకోమని సూచిస్తుంది. అప్పుడు మీకు నచ్చిన ఒక పాస్‌వర్డ్‌ను క్రియేట్ చేసుకోవాలి.

అనంతరం మీ 12 అంకెల ఆధార్ నంబర్, అలాగే స్క్రీన్‌పై కనిపించే క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాలి. తర్వాత '=వనబవర్ న్యూ' అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి

అప్పుడు మీ ఆధార్‌తో లింక్ చేసిన మొబైల్ నంబర్‌కు ఒక ఓటీపీ వస్తుంది. దాన్ని ఎంటర్ చేసి Verify అనే ఆప్షన్‌పై నొక్కాలి.

దాంతో లాగిన్ ప్రాసెస్ కంప్లీట్ అయ్యి మీ ఆధార్ డిస్‌ప్లే అవుతుంది. అప్పుడు కాస్త కిందకు స్క్రోల్ చేస్తే Aadhaar Updateఅనే ఆప్షన్ కనిపిస్తుంది.

ఆ ఆప్షన్‌పై క్లిక్ చేస్తే అల్రెడీ ఆధార్ నంబర్ కనిపిస్తుంది. అప్పుడు కింద స్క్రీన్‌పై కనిపిస్తున్న Captcha Code ఎంటర్ చేస్తే మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక ఓటీపీ వస్తుంది.

ఫోన్‌కు వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి Verify మీద క్లిక్ చేస్తే ఒక కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. అప్పుడు అక్కడ Address అనే ఆప్షన్ కనిపిస్తుంది.

అది సెలెక్ట్ చేసుకుని చీవ⊠ పై క్లిక్ చేయాలి. నెక్ట్స్ ఓపెన్ అయిన పేజీలో మీ ప్రస్తుత చిరునామా డిస్‌ప్లే అవుతుంది. .

తర్వాత Confirmation దగ్గర చెక్ బాక్స్‌లో క్లిక్ చేసి Proceed అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

మీ "ఆధార్ కార్డు" పోయిందా? - వెంటనే ఇలా చేయండి! - పొరపాటు జరిగిందంటే ఇబ్బందులు తప్పవు!

అనంతరం ఓపెన్ అయిన పేజీలో మీరు మార్చాలనుకుంటున్న కొత్త అడ్రస్ వివరాలను అక్కడ స్పష్టంగా ఎంటర్ చేయాలి.

ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే, మీరు అప్‌లోడ్ చేసే అడ్రస్ ప్రూఫ్‌లో ఉన్న వివరాల ప్రకారం కొత్త అడ్రస్ వివరాలను సరిగ్గా నమోదు చేయాలి.

ఆ తర్వాత మీరు దేని ప్రకారం అడ్రస్ వివరాలు ఇచ్చారో ఆ డాక్యుమెంట్‌ను అప్‌లోడ్ చేయాలి.

అంటే మీ కొత్త అడ్రస్ వెరిఫై చేయడానికి వాలిడిటీ ఉన్న ప్రూఫ్ ఉదాహరణకు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి.

అనంతరం ఫేస్ అథెంటికేషన్ పూర్తి చేయాలి. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో నిర్ణీత రుసుము రూ.75 చెల్లించాలి.

ఈ ప్రాసెస్ కంప్లీట్ అయ్యాక మీకు ఒక అప్లికేషన్ నంబర్ వస్తుంది. దాన్నే ూ=చీ నంబర్ అంటారు.

ఈ ఎస్ఆర్ఎన్ నంబర్‌తో వెబ్‌సైట్‌లోకి వెళ్లి అప్‌డేట్ స్టేటస్ ఎప్పటికప్పుడు చేసుకోవచ్చు.

నార్మల్‌గా ఆధార్ అప్‌డేట్ ప్రక్రియకు కొన్ని రోజుల సమయం పడుతుంది. అత్యధికంగా 30 రోజుల వరకు టైమ్ పట్టవచ్చు.

వెరిఫికేషన్ అనంతరం మీ ఆధార్ వివరాలు అప్‌డేట్ అయినట్లు మొబైల్‌కు మెసేజ్ వస్తుంది.

అలా మెసేజ్ వచ్చాక ఎంఆధార్ అధికారిక యాప్‌లోకి వెళ్లి మీ ఆధార్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే సరిపోతుంది.

మరి, మీరూ మీ ఆధార్ అడ్రస్‌లో ఏమైనా తప్పులు ఉంటే ఇలా సింపుల్‌గా మొబైల్‌లోనే అప్డేట్ చేసుకోండి.

# ఆ ఖాతాలపై పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీరియస్.. మూసివేత తప్పదంటూ వార్నింగ్!

**పీఎన్‌బీలోని ఇన్‌ఆపరేటివ్ ఖాతాలు మూసివేస్తామని బ్యాంకు హెచ్చరిక**

**ఏప్రిల్ 15లోగా కేవైసీ పూర్తి చేసుకోవాలని కస్టమర్లకు సూచన**

**రెండేళ్లుగా లావాదేవీలు లేని ఖాతాలు ఇన్‌ఆపరేటివ్‌గా పరిగణన**

**కేవైసీ చేయని ఖాతాలను ఎలాంటి సమాచారం లేకుండానే క్లోజ్ చేస్తామని స్పష్టీకరణ**




ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంక్ తమ కస్టమర్లకు ఒక ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. చాలా కాలంగా వాడకంలో లేని (ఇన్‌ఆపరేటివ్) ఖాతాలను పునరుద్ధరించుకోవాలని సూచించింది. ఇందుకోసం నో యువర్ కస్టమర్ (కేవైసీ) ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఏప్రిల్ 15వ తేదీలోగా కేవైసీ అప్‌డేట్ చేయని ఖాతాలను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మూసివేస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంకు తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రకటన విడుదల చేసింది. గడువు ముగిసిన తర్వాత అకౌంట్ క్లోజ్ అయితే, ఎలాంటి బ్యాంకింగ్ లావాదేవీలు జరపడం సాధ్యం కాదని పేర్కొంది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఒక సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాలో కస్టమర్ వరుసగా రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు ఎలాంటి లావాదేవీలు నిర్వహించకపోతే, ఆ ఖాతాను 'ఇన్‌ఆపరేటివ్ అకౌంట్'గా వర్గీకరిస్తారు. ఇలాంటి ఖాతాలపైనే పీఎన్‌బీ తాజా ప్రకటన చేసింది. ఖాతాదారులు తమ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది.కేవైసీ ప్రక్రియ అంటే కస్టమర్ తన గుర్తింపు, చిరునామా వివరాలను బ్యాంకు వద్ద అప్‌డేట్ చేసుకోవడమే. ఆధార్ కార్డు, పాన్ కార్డు వంటి అధికారిక పత్రాలను బ్యాంకు శాఖలో సమర్పించి కేవైసీని పూర్తి చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో బ్యాంకులు ఆన్‌లైన్ ద్వారా కూడా కేవైసీ అప్‌డేట్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పిస్తున్నాయి.ప్రస్తుత కాలంలో ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉండటం సర్వసాధారణమైపోయింది. ఉద్యోగం మారినప్పుడు కొత్తగా శాలరీ అకౌంట్ తెరవడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి ప్రత్యేక ఖాతా, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం అకౌంట్లు తెరవడం వంటి కారణాలతో ఖాతాల సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో అన్ని ఖాతాలను చురుగ్గా నిర్వహించడం చాలా మందికి కష్టమవుతుంది. కొన్ని ఖాతాలలో కనీస బ్యాలెన్స్ కూడా మెయింటెయిన్ చేయలేకపోవడంతో వాటిని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు. ఇలా దీర్ఘకాలంగా లావాదేవీలు జరగని ఖాతాలపైనే బ్యాంకులు దృష్టి సారిస్తున్నాయి. కాబట్టి, పీఎన్‌బీలో వాడకుండా ఖాతా ఉన్నవారు వెంటనే స్పందించి, కేవైసీ పూర్తి చేసుకోవడం మంచిది.ద

# లారిజానీ మరణంతో చమురు మంట.. 103 డాలర్లకు చేరిన బ్రెంట్ క్రూడ్!

**ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ కీలక నేత అలీ లారిజానీ మృతి**

**హర్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ తీవ్ర హెచ్చరిక**

**అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ముదురుతున్న ఘర్షణ**

**భారత్ వంటి దేశాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం**



ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇరాన్ సీనియర్ నాయకుడు, భద్రతా వ్యవహారాల కీలక వ్యూహకర్త అలీ లారిజానీ మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే ప్రపంచ చమురు మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. కొన్ని గంటల వ్యవధిలోనే బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 103 డాలర్లను దాటి, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఆందోళనలకు కారణమైంది.లారిజానీ మరణానికి ప్రతీకారంగా హర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 20 శాతం ఈ మార్గం గుండానే జరుగుతుంది. ఇప్పటికే అమెరికా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఈ ప్రాంతంలో భారీ బాంబు దాడులు నిర్వహిస్తుండటంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. సప్లై చైన్ దెబ్బతినే ప్రమాదం ఉండటంతో చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇది భారత్ వంటి చమురు దిగుమతులపై ఆధారపడిన దేశాలకు పెను సవాలుగా మారనుంది.ఈ పరిణామాలతో మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నెలకొంది. తమపై దాడి చేస్తే సహించేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేయగా, ఇరాన్ తన క్షిపణులను సిద్ధం చేసుకుంటోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం చేసుకోవడంతో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ ఘర్షణల ప్రభావంతో అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోతుండగా, పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు.అలీ లారిజానీ మరణం కేవలం ఒక ఘటనగా కాకుండా, మధ్యప్రాచ్యంలో కొత్త యుద్ధానికి నాందిగా కనిపిస్తోంది. చమురు ధరలు 103 డాలర్ల వద్ద ఆగుతాయా లేక 150 డాలర్ల స్థాయికి చేరుకుంటాయా అనేది రాబోయే 24 గంటల్లో తేలిపోనుంది. ఈ పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా సామాన్యుడిపై నిత్యావసరాల ధరల రూపంలో తీవ్ర ప్రభావం చూపనున్నాయి.

# ఇక ఏటీఎం కార్డు అవసరం లేదు.. యూపీఐతో క్యాష్ ఇచ్చేస్తున్న జియో

**ఏటీఎం, డెబిట్ కార్డు లేకుండా యూపీఐతో క్యాష్ విత్‌డ్రా**

**జియో పేమెంట్స్ బ్యాంక్ సరికొత్త సేవలు ప్రారంభం**

**బిజినెస్ కరస్పాండెంట్ల వద్ద క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నగదు పొందే వీలు**




జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ అనుబంధ సంస్థ అయిన జియో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్, దేశంలో ఓ కీలకమైన కొత్త సేవను ప్రారంభించింది. ఇకపై డెబిట్ కార్డు లేదా ఏటీఎంలతో సంబంధం లేకుండా యూపీఐ ద్వారా నగదు విత్‌డ్రా చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. తన బిజినెస్ కరస్పాండెంట్ నెట్‌వర్క్ ద్వారా ఈ సేవలను అందించనుంది.ఈ సేవను వినియోగించుకోవాలనుకునే కస్టమర్లు తమకు సమీపంలోని జియో బిజినెస్ కరస్పాండెంట్ వద్దకు వెళ్లాలి. అక్కడ ఉన్న యూపీఐ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, తమ యూపీఐ యాప్ ద్వారా లావాదేవీని ఆమోదించాలి. అనంతరం కరస్పాండెంట్ వారికి కావాల్సిన నగదును అందజేస్తారు. ఈ విధానం ద్వారా కార్డులు అవసరం లేకపోవడంతో పాటు ఏటీఎంల కోసం వెతకాల్సిన పని తప్పుతుంది.గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల ప్రజలే లక్ష్యంముఖ్యంగా గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల్లోని కస్టమర్లను లక్ష్యంగా చేసుకుని ఈ సేవను ప్రవేశపెట్టారు. డిజిటల్ చెల్లింపులకు కొత్తగా అలవాటు పడుతున్న వారికి, కార్డులు లేని వారికి నగదు అందుబాటులోకి తీసుకురావడమే దీని ఉద్దేశం. డిజిటల్ చెల్లింపులకు, భౌతిక నగదుకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని సంస్థ భావిస్తోంది. భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను బలోపేతం చేయడంలో, ఆర్థిక సేవలను అందరికీ చేరువ చేయడంలో భాగంగానే ఈ చొరవ తీసుకున్నట్లు జియో పేమెంట్స్ బ్యాంక్ ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, ఆర్‌బీఐ ఆమోదంతో 2016 నవంబర్‌లో జియో పేమెంట్స్ బ్యాంక్ ప్రారంభమైంది. దేశవ్యా ప్తంగా వ్యక్తులు, వ్యాపారాల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా డిజిటల్ బ్యాంకింగ్ సేవలను అందిస్తోంది.



# ఆ లెజెండరీ బయోపిక్‌లో సాయి పల్లవి

సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటీమణుల్లో సాయి పల్లవి ఒకరు. ఇప్పటివరకు ఆమె ఎన్నో సినిమాల్లో నటించినప్పటికీ ఎప్పుడూ గ్లామర్ షో వైపు వెళ్లలేదు. ఎంతమంది కొత్త హీరోయిన్లు వచ్చి పోటీ పెరిగినా కూడా ఆమె తనదైన మార్గంలోనే ముందుకు సాగుతోంది. అందుకే ఆమె వ్యక్తిత్వానికి కూడా ఎంతోమంది అభిమానులు ఫిదా అవుతున్నారు. సాయి పల్లవి ఇప్పటివరకు తెలుగు, తమిళం, మలయాళం వంటి పలు భాషల్లో సినిమాలు చేసింది. ప్రస్తుతం ఆమె ఎక్కువగా బాలీవుడ్ సినిమాలపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ నటి నటిస్తున్న ఏక్ దిన్ అనే బాలీవుడ్ చిత్రం ఈ ఏడాది మే 1న విడుదల కానుంది. అలాగే రామాయణ అనే భారీ హిందీ చిత్రంలో కూడా ఆమె నటిస్తోంది. ఇందులో ఈ నటి సీత పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే రెండు పెద్ద హిందీ ప్రాజెక్టుల్లో నటిస్తున్న ఆమెకు మరో ప్రముఖ దర్శకుడి సినిమాలో అవకాశం దక్కినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ టాప్ దర్శకుల్లో ఒకరైన సంజయ్ లీలా బాన్సాలీ లెజెండరీ నటి మధుబాల జీవిత కథ ఆధారంగా బయోపిక్ రూపొందించనున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. మొదట ఈ చిత్రంలో కియారా అద్వానీ , అనీత్ పడ్డ వంటి నటీమణులు ప్రధాన పాత్రల్లో కనిపించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి.



# సెట్‌లోనే ఉస్తాద్ భగత్ సింగ్ భామ శ్రీలీల ప్రిపరేషన్!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న మూవీ ఉస్తాద్ భగత్ సింగ్ హరీష్ శంకర్ ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాశీఖన్నా కీ రోల్ పోషిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొంటుంది శ్రీలీల. రాశీ ఖన్నా ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని స్క్రిప్ట్ వినకుండానే ఒప్పుకుందని ఇప్పటికే హరీష్ శంకర్‌తోపాటు రాశీఖన్నా కూడా పలు సందర్భాల్లో చెప్పిందని తెలిసిందే. ఇలాంటి విషయాన్నే ఒకటి శ్రీలీల షేర్ చేసుకుంది. అయితే ఇది కథ గురించి మాత్రం కాదు. తన షూటింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి చెప్పింది శ్రీలీల. హరీష్ శంకర్ తాను ప్రిపేర్ కావడానికి ఎప్పుడూ తనకు షూటింగ్‌కు ముందు కానీ లేదా షూటింగ్ కంటే ముందు రోజు కానీ ఏ స్క్రిప్ట్ లేదా మెటీరియల్‌ను ఇవ్వలేదని చెప్పింది. నేను సెట్‌లోనే షూట్ కోసం ప్రిపేర్ అయ్యాయని చెప్పింది. మొత్తానికి లొకేషన్‌లోనే షూట్ ప్రిపేర్ అయి ఎంత ప్రొఫెషనల్ కమిట్ మెంట్ ఉందో చెప్పకనే చెబుతోంది శ్రీలీల. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలో పార్థిబన్ విలన్‌గా నటిస్తుండగా.. గౌతమి, కేఎస్ రవికుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాద్ పాటలు కంపోజ్ చేస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ఎస్ థమన్ చేస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన సాంగ్స్ నెట్టింట దుమ్మురేపుతున్నాయి.



# పెళ్లి పీటలెక్కనున్న జేజమ్మ..

అరుంధతి మూవీతో జేజమ్మగా ప్రేక్షకుల గుండెల్లో స్థానం దక్కించుకున్న బ్యూటీ అనుష్క శెట్టి. ఆ తర్వాత బాహుబలి మూవీతో పాన్ ఇండియాలో క్రేజ్ దక్కించుకుంది. ప్రభాస్ సరసన నటించిన ముద్దుగుమ్మ.. తనదైన నటనతో ఆకట్టుకుంది. ?అయితే అప్పుడప్పుడు వీరిద్దరిపై పెళ్లి రూమర్స్ కూడా వినిపిస్తూనే ఉన్నాయి. ఏదో ఒక సందర్భంలో అనుష్కతో ప్రభాస్ పెళ్లి అంటూ బోలెడు కథనాలొచ్చాయి. కానీ అవన్నీ రూమర్స్‌గానే మిగిలిపోయాయి. తాజాగా ఈ స్వీటీ అనుష్క పెళ్లికి సంబంధించిన ఓ న్యూస్ వినిపిస్తోంది. త్వరలోనే ఈ ముద్దుగుమ్మ ఓ బిజినెస్‌మెన్‌ను పెళ్లాడనుందని సమాచారం. ప్రస్తుతం నాలుగు పదుల వయసులో ఉన్న అనుష్క బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఇది పెద్దలు కుదిర్చిన పెళ్లి అని.. ప్రస్తుతం పెళ్లికి సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నాయని తెలుస్తోంది. అబ్బాయి కన్నడ కుటుంబానికి చెందినవారని.. వీరిద్దరి వివాహ నిశ్చయానికి ఇరు కుటుంబాల పెద్దలు అంగీకరించినట్లు లేటెస్ట్ టాక్. అయితే దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. రాబోయే రోజుల్లో అనుష్క పెళ్లిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే ఈ ఏడాది చివర్లో అనుష్క పెళ్లి పీటలెక్కే ఛాన్స్ ఉంది. ఇక సినిమాల విషయానికి వస్తే గతేడాది ఘాటీ మూవీతో అభిమానులను మెప్పించారు. శ్రీకాకుళం బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. ప్రస్తుతం మలయాళంలో కథనార్ అనే భారీ బడ్జెట్ సినిమాలో అనుష్క నటిస్తున్నారు.

# బ్రేకప్‌పై రీతూ చౌదరి సంచలన పోస్ట్



బుల్లితెర నటి, బిగ్‌బాస్ ఫేమ్ రీతూ చౌదరి తన వ్యక్తిగత జీవితంలో ఎదురైన చేదు అనుభవాలను తలచుకుంటూ సోషల్ మీడియా వేదికగా ఎంతో ఎమోషనల్ అయ్యారు.గతంలో వ్యాపారవేత్త శ్రీకాంత్‌తో ప్రేమాయణం, పెళ్లి ప్రకటన చేసిన రీతూ, ఆ తర్వాత ఊహించని విధంగా విడిపోవాల్సి వచ్చింది. అయితే ఈ బ్రేకప్ వెనుక ఉన్న అసలు కారణాలను, ఆ సమయంలో తను అనుభవించిన నరకాన్ని వివరిస్తూ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తను ఎంతో నిజాయితీగా ప్రేమించానని, ఆ బంధం కోసం పరితపించానని రీతూ ఆవేదన వ్యక్తం చేశారు. “నేను ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించాను, కేర్ తీసుకున్నాను. కానీ చివరకు మిగిలింది అవమానం, మోసం మాత్రమే. ఆ బంధం కోసం నేను అడుక్కున్నాను, డిప్రెషన్‌లోకి వెళ్ళాను. కానీ ఆ అబ్బాయి మాత్రం చాలా ఈజీగా మూవ్ ఆన్ అయిపోయాడు. పైగా ఒకప్పుడు ఫ్రెండ్ అని పిలిచిన అమ్మాయితోనే వెళ్ళిపోయాడు” అంటూ తన గుండె కోతను బయటపెట్టారు. స్నేహం కూడా ఆయుధంగా మారి తనను దెబ్బతీసిందని ఆమె వాపోయారు. ఈ సమాజం అమ్మాయిలను ఎంత ఈజీగా జడ్జ్ చేస్తుందో చెబుతూ రీతూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక అమ్మాయి డబ్బు కోసం, చీప్ అటెన్షన్ కోసం తనపై లేనిపోని ఆరోపణలు చేసి సమాజం ముందు బ్యాడ్ చేసిందని, అయినా తాను మౌనంగానే ఉన్నానని తెలిపారు. “నేను సైలెంట్‌గా ఉన్నానంటే అది నా బలహీనత కాదు. ఫైట్ చేసే ఓపిక లేనప్పుడు నిశ్శబ్దమే బలం అవుతుంది. నిజం తెలియకుండా అందరూ రూమర్స్, ఆరోపణలు నమ్ముతారు కానీ నా బాధని ఎవరూ చూడరు” అని ఎమోషనల్ అయ్యారు.

# త్వరలోనే విజయ్, త్రిషల పెళ్లి



టీవీకే పార్టీని స్థాపించి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న విజయ్‌కి ఆయన సతీమణి సంగీత భారీ షాకిచ్చిన సంగతి తెలిసిందే. విజయ్‌తో విడాకులు ఇప్పించాలంటూ ఆమె కోర్టు మెట్లు ఎక్కడం.. ఒక నటితో ఆయన సహజీవనం చేస్తున్నాడని ఆరోపించడంతో త్రిష పేరు బయటకు వచ్చింది. విజయ్ సహజీవనం చేస్తున్నది త్రిషతోనే అని తమిళ మీడియా కోడై కూసింది. అది నిజమే అన్నట్లుగా త్రిష, విజయ్ కలిసి ఓ వివాహ వేడుకకు హాజరై, తమ బందాన్ని బహిరంగం చేశారు. అప్పటి నుంచి విజయ్, త్రిషల పెళ్లిపై నెట్టింట పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికలు పూర్తవ్వగానే పెళ్లి చేసుకుంటారనే వార్తలు వినిపిస్తున్నాయి.అయితే ఇదంతా పుకార్లే అని అంతా భావిస్తున్న తరుణంలో త్రిష తల్లి చేసిన ఓ పని.. మరోసారి వీరిద్దరి పెళ్లిపై చర్చకు దారి తీసింది. త్రిష,విజయ్ కలిసి ఓ వివాహ వేడుకకు హాజరైనప్పటి నుంచి వీరిద్దరి పెళ్లిపై నెట్టింట రకరకాల వార్తలు పుట్టుకొచ్చాయి. కొంతమంది అయితే ఏఐని ఉపయోగించి పెళ్లి వీడియో క్రియేట్ చేసి..సోషల్ మీడియాలో వదిలారు. ఆ వీడియోలు బాగా వైరల్ అయ్యాయి. అలా విజయ్ అభిమాని ఒకరు ఏఐ టెక్నాలజీతో విజయ్, త్రిషల పెళ్లికి సినీ, రాజకీయ ప్రముఖులంతా హాజరైనట్లు వీడియో క్రియేట్ చేశాడు. అది నెట్టింట తెగ వైరల్ అయింది. ఆ వీడియోకి త్రిష తల్లి ఉమా కృష్ణన్ లైక్ కొట్టారు. దీంతో విజయ్‌తో పెళ్లికి త్రిష తల్లి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందంటూ..ఆమె లైక్ కొట్టిన పోస్ట్‌ని వైరల్ చేస్తున్నారు. విజయ్ ప్రస్తుతం తన ఫోకస్ అంతా తమిళనాడు ఎన్నికలపైనే పెట్టాడు. పొత్తుకు బీజేపీ ఆసక్తి చూపుతున్నా.. ఈ సారి ఒంటరిగానే బరిలోకి దిగాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ ఎన్నికలు పూర్తయిన తర్వాత త్రిషను అధికారికంగా పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నాడట. ఇప్పటికే ఈ విషయంపై ఇరు కుటుంబాలలో చర్చలు కూడా జరిగాయట. ఇక సంగీత విషయానికొస్తే.. ఓ అభిమానిగా పరిచయం అయితే ఈమెను.. విజయ్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. 1999లో వీరిద్ద వివాహం జరిగింది. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. అయితే గత కొంతకాలంగా విజయ్, సంగీత వేరు వేరుగా ఉంటున్నారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.